


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం 4 మే 2025 పేజీలు 8


## వడగండ్ల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే



వర్షాలకు దెబ్బతిన్న పంటలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 03): కడ్తాల్ మండలం ఎక్వాయిపల్లి, ముద్విన్ తదితర గ్రామాలలో శుక్రవారం రాత్రి కురిసిన వడగండ్ల వర్షాలకు దెబ్బతిన్న పంటలను శనివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా సంబంధితశాఖల అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఆయన వర్షాలకు దెబ్బతిన్న వరిపంటలను పరిశీలించి వివరాలు రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతుల వివరాలు, దెబ్బతిన్న పంటల వివరాలను వెంటనే సేకరించాలని అధికారులను ఆదేశించారు. రైతులెవరు ఆందోళనకు గురికావద్దని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పంటలు నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఎమ్‌సి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, వ్యవసాయాధికారిణి శ్రీలత, ఏఇఓలతో పాటు కాంగ్రెస్ నాయకులు, రైతులు ఉన్నారు.

## నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి...

▸▸ నేడు 13 పరీక్షా కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ ▸▸ అభ్యర్థులు సమయానికి చేరాలి ▸▸ మేడ్చల్ కలెక్టర్ గౌతం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 03): జిల్లాలో నీట్-2025 పరీక్షను ప్రశాంతంగా, అవాంతరాల లేకుండా నిర్వ హించేందుకు అవస రమైన అన్ని ఏర్పాట్లు పూర్త య్యాయని మేడ్చల్ మల్కా జిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ వెల్లడిం చారు. ఈనెల 4న జరగ నున్న పరీక్షకు 4,336 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు.

మిగతా 2లో

## ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలి

▸▸ పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ సృజన ▸▸ మొమిన్‌పేట్,నవాబుపేట్ మండలాల్లో ఉపాధిహామీ పనులు పరిశీలన



మొమిన్‌పేట్,మేజర్ న్యూస్(మే03): ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టాలని పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ సృజన అధికారులకు సూచించారు. శనివారం మోమిన్‌పేట, నవాబ్‌పెట్ మండలాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులను క్షేత్రస్థాయిలో ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో

మిగతా 2లో

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు



**-ఎమ్మెల్యే కాలె యాదయ్య**

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 3) : అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. నియోజకవర్గంలోని చేవెళ్ల, శంకర్‌పల్లి, షాబాద్, మొయినాబాద్ మండలాలకు చెందిన 55మందికి మంజూరైన రూ.24లక్షల77వేల500లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, చేవెళ్ల మండలానికి చెందిన

మిగతా 2లో

## మంత్రాల చెరువును సందర్శించిన ఎమ్మెల్యే సబితా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 03):మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంత్రాల చెరువును శనివారం మహేశ్వర శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు.

మిగతా 2లో

# గిరిజనులను కించపరిచిన విజయ్ దేవరకొండ క్షమాపణ చెప్పాలి

- విజయ్ దేవరకొండ పై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
- మండల గిరిజన అధ్యక్షుడు ఆకాష్ నాయక్ డిమాండ్



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మే:4): మొన్న జరిగిన రెట్రో, సినిమా ప్రీ రిలీజ్ ఇవేంట్లో విజయ్ దేవరకొండ చేసిన వాక్యాలకు ఈ రోజు శనివారం నాడు ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. విజయ్ చేసిన వ్యాఖ్యల తో మా గిరిజనులకు ఎంతో బాధకల్గిస్తుందని ఆకాష్ అవేదన వ్యక్తం చేశారు. మా ఆరాధ్య దైవం శ్రీ సంతు సేవా లాల్ మహరాజ్ కు క్షేమ పణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## మానవతాధృకృథంతో రోగులందరికీ సిఎంఆర్ఎఫ్

### పలువురికి చెక్కులను అందించిన కేఎల్ఆర్



మహేశ్వరం,మేజర్న్యూస్(మే 3): సీఎం రిలీఫ్ ఫండ్ పేద కుటుంబాలకు ఆర్థికంగా చేయూత నందిస్తున్నాయని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గంలో పలువురికి సిఎంఆర్ఎఫ్ చెక్కులను తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేఎల్ఆర్ అందజేశారు. ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ... అనారోగ్యంతో ఆస్పత్రి పాలై అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కొంత స్వాంతన పేద కుటుంబాలకు కలుగుతుందని లక్ష్మారెడ్డి చెప్పారు. ముందు నుంచే ఆరోగ్యంపై ప్రతీ ఒక్కరూ శ్రద్ధ పెట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రోకర్ వ్యవస్థ లేకుండా నేరుగా పారదర్శకంగా ఆన్ లైన్ ద్వారా రోగుల ఖాతా ల్లోకి డబ్బులు జమ అవుతున్నాయని కేఎల్ఆర్ అన్నారు. పార్టీలకు అతీ తంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత రోగులందరికీ మాన వతా. దృకృథంతో సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ అందిస్తుందని కిచ్చెన్న గారు కొని యాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు దేప భాస్కర్‌రెడ్డి, ఢిల్లి శ్రీధర్, కుమర్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## 20న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

★ సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపిడివోకు వినతిపత్రం అందజేత



మంచాల, మేజర్ న్యూస్ (మే 03) : ఈ నెల 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గ్యార పాండు, సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ కోరారు. ఈ మేరకు శనివారం ఎంపీడీవో బాలశంకర్‌కు సమ్మె నోటీస్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి కార్పోరేట్ పెట్టుబడిదారీ వర్గానికి అనుకూలంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 20న జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం అంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు దూసరి భాస్కర్ గౌడ్, రాష్ట్ర నాయకులు జగన్, మండల నాయకులు మహేష్, భవన నిర్మాణ సంఘం నాయకులు జోగు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వడగళ్ల వానతో పంట నష్టం

★ పరిశీలించిన వ్యవసాయ విస్తరణ అధికారి, నాయకులు



కందుకూరు, మేజర్న్యూస్( మే 03): కందుకూరు మండలంలో శుక్రవారం కురిసిన వడగళ్ల కురిసింది. కోతకు వచ్చిన వచ్చిన వరిపంట దెబ్బతింది. వడగళ్ల వల్ల మామిడి కాయలు నేలరాలియి. కూడగాయలు,ఆకుకూర పండలు దెబ్బతిని తీవ్ర నష్టం జరిగింది. శనివారం మండంలోని లేమూర్‌లో వ్యవసాయ విస్తరణ అధికారి నర్మద ఎలుక కేశవరెడ్డి, ఎండి రహీమ్, మధుకర్‌ర్డె్డ, మంచాల మైసయ్య, యాదవరెడ్డి, లక్ష్మారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, రవి పోలాలలోని వరిపంట నష్టాన్ని పరిశీలించారు. ఆరుగాలం కష్టపడి చేతికివచ్చి పంటలు నష్టపోయామని ప్రభుత్వం పరిహారం అందించాలని రైతులు వేడుకున్నారు. ఏఈవో వెంట కోరుపోలు రాణప్రతాప్‌రెడ్డి, డిల్లీ శ్రీధర్, విఠల్‌రెడ్డి, మంచాల రవి, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 13వ డివిజన్ పలు కాలనీలో పర్యటించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పారిజాత

★ రహదారులను పరిశీలించిన మున్సిపల్ మాజీ మేయర్ పారిజాత రెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్( మే 03): 13వ డివిజన్ పలు కాలనీలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పారిజాత మాజీ కార్పొరేటర్ బాలు నాయక్ సందర్శించారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ సన్ షైన్ వ్యాలీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి పర్యటించారు. ఆమె సెన్షైన్ వ్యాలి కాలనీ నీలో కాలనీవాసులతో కలిసి పర్యటించి రహదారులను పరిశీలించారు. ప్రజలకు రహదారులు అందుబాటులో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నేనావత్ బాలు నాయక్ కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

**మొదటిపేజీ తరువాయి...** 42మంది లబ్దిదారులకు మంజూరైన రూ. 42లక్షల 4వేల872లు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు శనివారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీఎం సహాయనిధి పేదలకు వరంలాంటిదన్నారు. పేదింటి పెళ్లిలకు ఎంతగానో తోడ్పాటు నందిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, నియోజకవర్గం నాయకులు సున్నపు వసంతం, చేవెళ్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండుయాదవ్, లక్ష్మారెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు బి. శ్రీనివాస్‌గౌడ్, డైరెక్టర్ జనార్ధన్, పడాల ప్రభాకర్, మాజీ సర్పంచులు గోపాల్‌రెడ్డి, రాంచెంద్రయ్యగౌడ్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు శంకర్, రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలి



**మొదటిపేజీ తరువాయి...** ముఖాముఖిగా మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకం కింద ఎన్ని రోజులు పని చేస్తున్నారని, రోజుకు 307 రూపాయల చొప్పున చెల్లిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కింద పొలాలకు కట్టలు వేసుకోవడమే కాకుండా చెక్ డ్యామ్ ల నిర్మాణాలను పెద్ద మొత్తంలో చేపట్టలని ఆమె అధికారులు సూచించారు. ఆదాయ వనరులు కల్పించే పంటలు సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని ఆమె సూచించారు. ఉద్యానవన పంటలతో పాటు మునగ, జామ , మామిడి, సీతాఫల్ పంటలను సాగు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని ఆమె అధికారులు సూచించారు. పంచాయతి రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ పర్యటన భాగంగా అవెన్యూ ప్లాంటేషన్, కాంపోస్ట్ షెడ్, ఫాం పాండ్ నిర్మాణ పనులు పరిశీలించారు. నవాబ్ పేట్ మండలంలో ఉపాధి హామీ కింద నిధులతో చేపట్టిన పౌల్ట్రీ ఫాం ను కమిషనర్ ప్రారంభించారు. కమిషనర్ పర్యటనలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ సుధీర్, డిఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, పంచాయత్ రాజ్ ఉమేష్, ఎంపీడీఓ లు విజయలక్ష్మి, అనురాధ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి...



**మొదటిపేజీ తరువాయి...** జిల్లా వ్యాప్తంగా 13 కేంద్రాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష జరగనుందని తెలిపారు. అభ్యర్థులు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల లోపే పరీక్షా కేంద్రాల్లోకి ప్రవేశించాల్సిందిగా సూచించారు. 1.30కి గేట్లు మూసివేస్తారని స్పష్టం చేశారు.

★అభ్యర్థులకు కలెక్టర్ సూచనలు:

★ హాల్ టికెట్‌లో పేర్కొన్న నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి.

★ చివరి నిమిషపు హడావుడి నివారించేందుకు ముందే పరీక్షా కేంద్రాలకు చేరాలి

★ సూచిక బోర్డులు, పార్కింగ్, మెడికల్ కిట్లు, అంబులెన్స్ వంటి సౌకర్యాలన్నీ అందుబాటులో ఉంటాయని తెలిపారు.

ఈ సందర్భంగా కూకట్‌పల్లిలోని జెఎన్‌టీయూ కాలేజీని కలెక్టర్ గౌతం తనిఖీ చేశారు. ప్రతి హాలులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, హాల్ టికెట్లను పరిశీలించి మాత్రమే అభ్యర్థులను లోపలికి అనుమతించాలని అధికారులకు ఆదేశించారు. ఈ తనిఖీలో జెఎన్‌టీయూ వైస్ ప్రిన్సిపల్ పద్మజ, ఆర్డీవో శ్యాంప్రకాశ్, తహసీల్దార్లు, పోలీసులు, డ్యూటీ మేజిస్ట్రేట్లు పాల్గొన్నారు.

# మంత్రాల చెరువును సందర్శించిన ఎమ్మెల్యే సబితా రెడ్డి



**మొదటిపేజీ తరువాయి...** చెరువు చుట్టూ రెండున్నర కిలోమీటర్ల పాదయాత్రలో అక్కడి సమస్యలను పరిశీలించారు. ఫెన్సింగ్ ధ్వంసమై ఉండడం వీధిలైట్లు వెలగకపోవడం చెరువులో గుర్రపుడెక్కె ఉండడం వంటి సమస్యలను గుర్తించారు. చెరువు కొంత భాగం ఎండిపోయిన నేపథ్యంలో పూడికతీత పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. పై సమస్యలన్నింటినీ 15 రోజుల్లో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్ తో పాటు సంబంధిత అధికారులకు ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జ్ఞానేశ్వర్ డి ఈ పలువురు నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంతో

# భూ వివాదాలు పరిష్కారం

### ◆ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**నవాబ్ పేట్, మేజర్ న్యూస్ (మే 03):**
రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో భూ వివాదాలు శాశ్వత పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం నవాబుపేట్ మండల కేంద్రంలోని రైతువేధికలో నిర్వహించిన భూ భారతి చట్టంపై రైతులకు అవగాహనా కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంతో భూ వివాదాలు శాశ్వత పరిష్కారం అవుతాయని అన్నారు. ధరణితో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దూరం చేయాలన్న కృత నిశ్చయంతో నిపుణులచే 17 రాష్ట్రాల్లో అధ్యయనం జరిపించిన మీద సమగ్ర అంశాలను పొందుపరుస్తూ రైతు ప్రయోజనాలే ధ్యేయంగా ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొందించారని తెలిపారు. ఈ చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు.
ధరణి స్థానంలో కొత్తగా భూభారతి (భూమి హక్కుల చట్టం) తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పులను సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని సూచించారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ, పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని ఆయన తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీ చేసిన పాసు పుస్తకాల పై అభ్యంతరాలు ఉంటే ఆర్డీవో కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని సూచించారు. కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు కూడా అప్పీలు చేసుకోవచ్చని అన్నారు. అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని ఆయన తెలిపారు. ఈ తరహా తోడ్పాటు దేశంలోనే మరెక్కడా లేదని అన్నారు.రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికార వికేంద్రీకరణకు ప్రాధాన్యతనిస్తూ తహసీల్దార్, ఆర్డీఓలకు మ్యుటేషన్ చేసే అధికారాలను ప్రభుత్వం కల్పించిందని అన్నారు. భూముల కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగ పంపకాలకు సంబంధించి స్లాట్ బుక్ చేసుకుని తహసీల్దార్ కార్యాలయానికి వెళ్తే, అసైన్డ్, పీ.ఓ.టీ, ప్రభుత్వ భూములు కావని నిర్ధారించుకున్న మీదట గడువు లోపు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. వారసత్వ వీలునామా కింద కూడా మ్యుటేషన్ చేసే అధికారాలను తహసీల్దార్లకు కల్పించారని అన్నారు. అయితే క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపిన మీదట వారసత్వ వీలునామా రిజిస్ట్రేషన్ చేస్తారని సూచించారు. భూ వివాదాల సత్వర పరిష్కారం కోసం భూభారతి ద్వారా ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులను పునరుద్ధరించారని తెలిపారు.భూములకు సంబంధించిన సమగ్ర వివరాలు, హద్దులతో పట్టా పాస్ బుక్కులకు మ్యాప్ లను జత చేస్తారని అన్నారు. లైసెన్స్ సర్వేయర్ తో సర్వే చేయించి సమర్పించే మ్యాప్ లను సర్వేయర్ పరిశీలించి, పట్టా పాస్ పుస్తకం లో నమోదు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డిఓ వాసు చంద్ర ఎమ్మెల్యే కాలే యాదయ్య,ఎమ్మార్వో జయరాం, సింగిల్ విండో చేర్మెన్ పోలీస్ రామ్ రెడ్డి, ఏఎంసి చేర్మెన్ గీతాసింగ్ నాయక్,గుడిమల్కాపూర్ మార్కెట్ డైరెక్టర్ రావుగారి వెంకట్ రెడ్డి, ఎఎం సి డైరెక్టర్ లు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల వద్దకే శాస్త్రవేత్తలు....!

### ◆ వానకాలం కోసం అవగాహన కార్యక్రమాలు
### ◆. మే 5 నుంచి జూన్ 16 వరకు మేడ్చల్ జిల్లాలో నిర్వహణ
### ◆ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి కె.చంద్ర కళ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మే,3):**
వానకాలం సాగు పనుల కోసం అన్నదాతలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టింది. "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" పేరుతో మే 5వ తేదీ నుంచి జూన్ 16 వరకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వ్యాప్తంగా శాస్త్రీయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.
ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గ్రామాల్లోని రైతు వేదికలు లేదా పంచాయతీ కార్యాలయాల్లో ఈ కార్యక్రమాలు జరుగుతాయి. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు ఇందులో పాల్గొంటారు. రైతులు ప్రత్యక్షంగా శాస్త్రవేత్తలతో ముచ్చటించే అవకాశం ఉంటుంది.

**నకిలీ విత్తనాల వల్ల నష్టాలపై చైతన్యం**

ప్రతిసారి నకిలీ విత్తనాల వలన పంటలు నష్టపోతుండటంతో రైతులకు చైతన్యం కల్పించాలన్నదే లక్ష్యమని అధికారులు తెలిపారు. అధిక దిగుబడి కోసం అధికంగా ఎరువులు వాడటం వల్ల వచ్చే ఆర్థిక నష్టాల నుంచి కాపాడేందుకే ఈ కార్యాచరణ చేపట్టినట్లు చెప్పారు.

**రైతు నమోదు ప్రారంభం**

ఈ కార్యక్రమంతో పాటు రైతు నమోదు ప్రక్రియ మే 5నుంచి ప్రారంభమవుతుంది. రైతులు తమ పట్టా పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్‌కు లింకైన మొబైల్ నంబర్ తో మీసేవ కేంద్రం ద్వారా గానీ, వ్యవసాయ శాఖ అధికారుల వద్ద గానీ నమోదు చేసుకోవాలి.

**అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిణి చంద్రకళ సూచించారు. గ్రామం వద్దే శాస్త్రవేత్తల సలహాలు లభించడం వల్ల అనేక సమస్యలు పరిష్కారమవుతాయని అభిప్రాయపడ్డారు.



# హరితహరంలో నాటిన ప్రతి మొక్క బతికేలా చుస్తాం...

◆రోడ్ల పక్కన నాటిన ప్రతి మొక్కకు పాదులు ఉండేల చర్యలు తీసుకుంటాం
◆పెద్దేముల్ ఇన్ చార్జ్ ఎంపి డీఓ రతన్ సింగ్



**పెద్దేముల్,మేజర్ న్యూస్ (మే 03):**
నేటి దినపత్రిక సూర్య లో శనివారం "హరితహారం మొక్కలు కాలిపోతున్న అధికారులకు పట్టదా..?"అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి పెద్దేముల్

## సూర్య ఎఫెక్ట్......



ఇంచార్జ్ ఎంపీడీఓ రతన్ సింగ్ స్పందించారు.హరితహరంలో నాటిన ప్రతి మొక్కను బతికేల చుస్తామని,రోడ్ల పక్కన నాటిన ప్రతి మొక్కకు పాదులు చేయిస్తామని ఇన్చార్జ్ ఎంపీడీఓ రతన్ సింగ్ అన్నారు. శనివారం పెద్దేముల్ మండల హన్మాపూర్ గ్రామ శివారుల్లో హరితహరం ద్వార నాటిన అవెన్యూ ప్లాంటేషన్లో కాలిన మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రతన్ సింగ్ మాట్లాడుతూ ....ఎన్ఆర్ఈజీఎస్ ద్వార నాటిన ప్రతి మొక్కను బతికేల చుడాలని పంచాయతి కార్యదర్శులకు, ఉపాధి హమి సిబ్బందికి సూచించారు. 15 రోజుల క్రితం హన్మాపూర్ గేటు వద్ద నాటిన మొక్కలకు పాదులు తీయించడం వల్ల ఏలాంటి మొక్కకు నష్టం జరుగలేదన్నారు.హన్మాపూర్ గేటు సమీపంలో ఏలాంటి మొక్కలు కాలిపోలేదని,వ్యవసాయదారులు గల్లపై మంటలు పెట్టడం వల్ల కొన్ని మొక్కలకు కాస్త మంచి సిగ తగిలిందన్నారు.పూర్తిగ ఏలాంటి మొక్కలు కాలిపోలేవని తెలియచేశారు. 2021- 22 సంవత్సరంలో నాటిన మొక్కలు ఉన్నాయని, అయిన వాటిని మేంజనేజ్ చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో రహదారుల పక్కన నాటిన మొక్కలకు పంచాయతి, ఉపాధి హమి అధికారులు తప్పకుండా పాదులు తీయించాలని, వాటిని చుసుకునే భాద్యత వారిపై ఉందని ఎంపీడీఓ ఆదేశించినట్లు చెప్పారు. గతంలో కూడ హన్మాపూర్ గేటు నుండి గోట్లపల్లి మోడల్ స్కూల్ వరకు, హన్మాపూర్ గేటు నుండి ఇందూరు గ్రామ శివారు వరకు కొన్ని మొక్కలు మంటలకు కాలిపోయిన విషయం వాస్తవమన్నారు. ఇక ముందు ఆలాంటి సంఘటనలు జరుగకుండా చుస్తామన్నారు. ఇందుకు రైతుల సహకారం ఉండాలన్నారు. వారితో పాటు హన్మాపూర్, ఇందూరు పంచాయతీ కార్యదర్శులు నవీన్, నర్సిములు, ఉపాధి హమీ ఫీల్డ్ అసిస్టెంట్ రాంచెందర్ తో పాటు తదితరులు ఉన్నారు.

# వ్యక్తి అదృశ్యం....

### ◆కేసు నమోదు
### ◆ఎస్ఐ పి. విఠల్ రెడ్డి



**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (మే03)**
: ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన శనివారం కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ....మండల పరిధిలోని ఎల్మకన్నె గ్రామానికి చెందిన రవి ముదిరాజ్ గత నెల ఏప్రిల్ 13 సాయంత్రం నాలుగు గంటలకు కూలి పనికి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. కూలి పనికి వెళ్లిన రవి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తెలిసిన బంధువుల దగ్గర ఎంత వెతికినా రవి ముదిరాజ్ ఆచూకీ తెలియకపోవడంతో శనివారం అతడి భార్య స్వాతి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.ఫిర్యాదు మేరకు కేసు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# అసాధ్యాలను సుసాధ్యం చేయడం మోడీకే సాధ్యం

▶▶ కుల గణన ఒక బృహత్తర కార్యక్రమం ▶▶ ఓబీసీలకు మేలు చేసేందుకు ఈ ప్రక్రియ

బిజెపి మండల పార్టీ అధ్యక్షులు యాదిష్ ▶▶ మన్సాన్ పల్లిలో బీజేపీ ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



మహేశ్వరం మేజర్ న్యూస్ (మే 3): అసాధ్యాలను సుసాధ్యం చేయడం కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకే సాధ్యమని, ఇప్పటికే అయోధ్య, కాశ్మీర్, మహిళా బిల్లు, 370 యాక్ట్ తదితర విషయాల్లో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న మోడీ ఇప్పుడు కులగణనకు శ్రీకారం చుట్టబోతున్నారని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు టి యాదిష్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని మన్సాన్ పల్లి చౌరస్తాలో కులగణన చేయబోతున్న సందర్భంగా నరేంద్ర మోడీ చిత్రపటానికి బిజెపి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా యాధిష్ మాట్లాడుతూ.. ఓబీసీలకు సామాజిక న్యాయం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కుల గణనకు శ్రీకారం చెడుతుంటే రాహుల్ గాంధీ ఏదో ఉద్ధరించినట్లు కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు. త్వరలో జరగబోయే బీహార్ ఎన్నికల కోసం బిజెపి కులగణన చేపడుతుందని మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు బీహార్‌లో ఎప్పుడో కులగణన జరిగిన విషయాన్ని గ్రహించాలని చురకలాంటించారు. 1934 లో బ్రిటిష్ పాలనలో కులగణన జరిగిందే తప్ప ఇప్పటివరకు పలుమార్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ మాత్రం ఏనాడు ఆ వర్గానికి సామాజిక న్యాయం చేసే ఊసే ఎత్తలేదని, ఇప్పుడు మాత్రం తామే ఉద్ధరిస్తున్నామంటూ ప్రగల్భాలు పలుకుతున్నారని ఎద్దేవ చేశారు. కేవలం ముస్లిం ఓట్లను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ఇంతకాలం కులగణన ఊసే ఎత్తలేదని విమర్శించారు. కులగణనకు శ్రీకారం చుట్టిన మోడీకి ధన్యవాదాలు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు దేశ్య నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ , యువమోర్చ జిల్లా కోశాధికారి బొర్రా సాయిలు, బీజేవైఎం జిల్లా నాయకులు మాధవ్ , అఖిల్, మంత్రి కర్ణాకర్ , శేఖర్ , రాజవర్ధన్, రూప్సింగ్ , దర్శన్,కృష్ణ , డబిల్ గూడా బూత్ అధ్యక్షులు మహేష్, వెంకటేష్ , సురేష్ పాల్గొన్నారు

# తిరుమల హిల్స్ కాలనీ అభివృద్ధికి సహకరిస్తా : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 03): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తిరుమలహిల్స్, శివసాయినగర్ కాలనీల అభివృద్ధికి రూ.1.30 కోట్లను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కేటాయించడం సంతోషంగా ఉందని తిరుమలహిల్స్ కాలనీ అధ్యక్షులు నల్లగొప్పుల హరీష్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు కాలనీవాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిశారు. ఈ మేరకు మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యే వారికి అందజేశారు. అనంతరం హరీష్‌గౌడ్ మాట్లాడుతూ.. తిరుమలహిల్స్ కాలనీ, శివసాయినగర్ కాలనీల అభివృద్ధికి ఎమ్మెల్యే ఇంత మొత్తంలో నిధులు మంజూరు చేయడం అభిందనీయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవ ర్గంలోని అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో అభివృద్ధి చేస్తానన్నారు. ఏ సమస్య తలెత్తినా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేఎంసీ కాంగ్రెస్ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, రాంప్రసాద్, మాజీ కార్పొరేటర్‌లు సాగర్‌గౌడ్, సురేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్,



మాజీ ఎంపీటీసీ భోగాల శ్రీనివాస్, రాజారాం, కాలనీవాసులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదిశాతం భూమిని కాపాడండి

## మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 03) : మున్సిపాలిటీకి చెందిన కోట్ల రూపాయల విలువ గల భూమిని కొంతమంది కబ్జాచేశారని, వారి నుండి పదిశాతం భూమిని కాపాడాలంటూ మున్సిపల్ కమీషనర్ కు లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. శనివారం ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్ల గ్రామ పంచాయితీ కాలనీ తాండాకు చెందిన రాత్లావత్ బాబునాయక్ షాద్‌నగర్ మున్సిపల్ కమీషనర్‌ను కలసి ఫిర్యాదు ప్రతిని అందజేశారు. మున్సిపల్ పరిధిలోని చటాన్‌పల్లి గ్రామ శివారులో గల సర్వే నెంబరు 649 లో 2004 సంవత్సరంలో వెంచర్ ఏర్పాటు చేసినపుడు నిర్వాహకులు 7637/2004 ద్వారా పదిశాతం భూమిని గ్రామ పంచాయితీకి రిజిష్టర్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే కాలక్రమేనా పంచాయితీకి రిజిష్టర్ చేసిన కోట్ల రూపాయల విలువైన పదిశాతం భూమిని కొందరు కబ్జాచేశారని, వారి నుండి సదరు భూమిని స్వాదీనం చేసుకోవడంతో పాటు కబ్జాచేసిన వ్యక్తులపై చర్య తీసుకోవాలని కోరారు.

# పేద మహిళలకు సహకారం

## మహిళలకు తోపుడు బండ్లు అందజేసిన జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 03):ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేదలకు తమ వంతు సహకారంగా ధనవంతులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి చేయూతనివ్వాలని బడంగ్ పేట్ మాజీ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ సహకారంతో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ రంగనాయకుల కాలనీకి చెందిన నిరుపేదలు, చిరు వ్యాపారాలు చేసుకునే ఆరుగురి మహిళలకు తోపుడు బండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు, చేయూతనిచ్చి స్వయం ఉపాధి కల్పించే విధంగా స్వచ్ఛంద సంస్థలు, ధనవంతులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిఎంఆర్ ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్ హెడ్ శుభ్రత రాయి, జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతంతో ఎలక్ట్రీకల్ టెక్నీషియన్ మృతి



నందిగామ, మేజర్‌న్యూస్ (మే 03): నందిగామ పోలీస్ స్టేషన్ పరిధిలోని బైపాస్ రోడ్‌లో డీఎల్‌ఎఫ్ వెంచర్ సమీపంలో శనివారం నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాకు చెందిన ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పనులు చేస్తున్న కిషోర్ అనే ఎలక్ట్రికల్ టెక్నీషియన్ మృతి చెందినట్లు నందిగామ సి.ఐ ప్రసాద్ తెలిపారు. ఘటన గురించి ఆయన తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం, జింకురాల గ్రామానికి చెందిన ఈశ్వర్ కాంట్రాక్టర్ వద్ద ఎలక్ట్రికల్ టెక్నీషియన్‌గా పనిచేసే కిషోర్ అనే యువకుడు నందిగామ శివారులోని డిఎల్‌ఎఫ్ వెంచర్ సమీపంలో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండి యాకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్ వద్ద పనులు చేస్తుండగా ప్రమాద వశాత్తు 11 కెవి లైన్ వైర్లు తగిలి విద్యుత్ ఘాతంతో అక్కడికక్కడే మృతి చెంది నట్లు వివ రించారు. ఈ మేరకు ఘటనా స్థలానికి చేరుకొని మృతుడి తల్లి నీలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ ప్రసాద్ తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : మున్సిపల్ కమిషనర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 03):జల్ పల్లి మున్సిపాలిటీ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ 18 వ వార్డులో రహదారిపై డ్రైనేజీ గుంతలు ఏర్పడి, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, స్థానికుల ద్వారా ఫిర్యాదులు వచ్చాయి. దీంతో మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ శనివారం స్థానిక మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణతో కలిసి పరిశీలించి, మున్సిపల్ సిబ్బందితో మురుగు నీటిని తొలగింపజేసి, గుంతను పూడ్చే విధంగా చర్యలు చేపట్టాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుద్ధ్య విభాగం సూపర్వైజర్ బి కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్.టి.సి. సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకొవాలి




మణికొండ మేజర్ న్యూస్ (మే 03)ఃఆర్.టి.సి. సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకొవాలని కస్తూరి నరేందర్ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని మర్రిచెట్టు కూడలిలో ఉన్న బస్టాప్ వద్ద టిజిఎస్ ఆర్‌టిసి లాజిస్టిక్స్ కార్యాలయాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేందర్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, మరియు స్థానిక నాయకులు రవికాంత్‌రెడ్డి, కిరణ్‌కుమార్, ముత్యాలు, అహ్మద్ షా ఖాన్, రాజేశ్, శ్రీనివాస్, రాఘవరెడ్డి, ఇందిరా, ఆనంద్, మధుతో పాటు ఆర్‌టిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితాలో తప్పులను సవరించుటకు సహకరించాలి :ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 03): ఓటరు జాబితాలో తప్పులను సవరించుటకు రాజకీయ నాయకులు సహకరించాలని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి కోరారు. శనివారం కందుకూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో ఆధ్వర్యంలో మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం-50 సంబంధించిన ఓటరు జాబితా తప్పులను సవరించుటకు సూచనలు,సలహాలను చేయుటకు రాజకీయ ప్రతినిధులు,తాహసీల్దార్‌లు, బీఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో ఆధార్ కార్డు ద్వారా డ్యూప్లికేట్ ఓటర్లను గుర్తించాలని,చనిపోయిన ఓటర్లను ఓటర్ జాబితా నుండి తొలగించాలని, ఎలక్షన్‌లలో నిర్భంధ ఓటు హక్కుతో ధన ప్రవాహం నిరోధించేలా చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ...రాజకీయ ప్రతినిధులు ఇచ్చిన సూచనలు, సలహాలు తెలంగాణ ఎన్నికల అధికారులకు తెలియజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కందుకూరు,మహేశ్వరం,బాలాపూర్, సరూర్‌నగర్ మండలాల తహసీల్దార్‌లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మోదీకి పాలాభిషేకంతో

# కృతజ్ఞతల వర్షం

### ◆జాతీయ జనగణనతోపాటు - కులగణన ఆమోదంపై బీజేపీ నేతల సంబరాలు

**కీసర, మేజర్ న్యూస్ (మే, 3):** కేంద్ర మంత్రివర్గం జాతీయ జనగణనతో పాటు కులగణన (కాస్ట్ సెన్సస్) ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలపడంతో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతగా నాగారం మున్సిపల్ బీజేపీ శాఖ పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించింది. మున్సిపల్ శాఖ అధ్యక్షులు కొండబోయిన నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ, "దేశ ప్రజల పరిస్థితులను, వాస్తవాలను గమనించే దిశగా మోదీ ప్రభుత్వం తీసుకున్న కులగణన నిర్ణయం ఎంతో అభినందనీయం. ఇది సామాజిక న్యాయానికి స్తంభం లాంటి చర్య," అన్నారు. మోదీ నాయకత్వంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని, దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నడిపించడంలో ఆయన పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు.



**ప్రజల శ్రేయస్సే లక్ష్యం**

"కేవలం పదేళ్లలోనే గత ఆరు దశాబ్దాల్లో లేకపోయిన నిర్ణయాలు తీసుకుని, అమలు చేసిన నాయకుడు మోదీ మాత్రమే. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ అనే నినాదంతో దేశం ముందుకు సాగుతోంది," అని చంద్రారెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలు 'మోదీ హై తో ముమ్కిన్ హై', 'జై శ్రీరాం' నినాదాలతో వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. పలువురు యువజన, మహిళా కార్యకర్తలు పాల్గొని పాలాభిషేకం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## జనగణనలో కులగణన చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోడీ

# తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం....

### ◆ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 03):** దేశ చరిత్రలో ఓ మైలురాయిగా నిలిచే విధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, జనాభా లెక్కలతోపాటు కులగణనను శాస్త్రీయంగా చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం సామాజిక న్యాయం, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి దోహదపడుతుంది అని ఈ నిర్ణయం చారిత్రాత్మకమని ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప అన్నారు. శనివారం కుల్కచర్లలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జనగణనలో కులగణన చేపట్టాలని తీసుకున్న నిర్ణయానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేబినెట్ మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో పరిపాలించిన పాలకులు అధికారంలో ఉన్న 60 సంవత్సరాల్లో ఒక్కసారి కూడా కులగణన చేపట్టకపోవడం శోచనీయమన్నారు. ఇది సామాజిక న్యాయం, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధి, దేశ సమగ్ర ప్రగతి కోసం దోహదపడే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం. 94 సంవత్సరాల తర్వాత మోదీ ప్రభుత్వం ఈ ప్రక్రియను తిరిగి ప్రారంభించడం అనేది సమాజంలోని బడుగు, బలహీన వర్గాలు, దళితులు వంటి అన్ని వర్గాల శ్రేయస్సు కోసం తీసుకున్న గొప్ప నిర్ణయం అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీలతో పాటు వివిధ వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా హక్కులు కల్పించారు. దేశ ప్రజలందరూ, ముఖ్యంగా ఓబీసీ వర్గానికి చెందిన వారు నరేంద్ర మోదీని అభినవ అంబేద్కర్, అభినవ జ్యోతిబా పూలేగా అభివర్ణిస్తున్నారు. మోదీ విజన్ ఆధారంగా దేశ సామాజిక, ఆర్థిక పునాదులు బలోపేతం చేయాలనే లక్ష్యంతో మోదీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం మోదీ మంత్రివర్గంలో 27 మంది ఓబీసీలకు స్థానం కల్పించడం బీసీల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం. పాలనలో అనుభవం కలిగిన గొప్ప నాయకుడిగా ప్రధాని నరేంద్ర మోదీ పారదర్శకంగా జనాభా లెక్కలతోపాటు కులగణన చేపడతారని ధీమా వ్యక్తం చేశారు. భారత దేశ ప్రజల అభివృద్ధి కొరకు, సబ్బండ వర్గాల కోసం, అహర్నిశలు శ్రమిస్తూ "సబ్ కా సాత్ సబ్ వికాస్ సబ్ కా విశ్వాస్" అనే నినాదాన్ని నిజం చేస్తూ సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటు, మన భారత దేశం ను ప్రపంచంలోనే విశ్వ గురువుగా తీర్చిదిద్దుతూ, ఆర్థికంగా అభివృద్ధి పరుస్తున్న, ప్రపంచం గర్వపడే నాయకుడు మన భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ప్రముఖ కవి ద్యావరి నరేందర్ రెడ్డి కి రాష్ట్ర స్థాయి గజల్ ప్రతిభ పురస్కారం......

### అభినందించిన హెచ్ఎం, ఉపాధ్యాయ బృందం



**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( మే 03):** ప్రముఖ కవి వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల పరిషత్ బాలుర ఆంగ్ల ఉపాధ్యాయుడు ...చిన్న నాటి నుండే తెలుగు భాషపై ఎనలేని అభిమానం ...వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఉపాధ్యాయుడు ద్యావరి నరేందర్ రెడ్డి గజల్ ప్రతిభా పురస్కారంఅందుకున్నాడు. శనివారం హైద్రాబాద్ లోని రవిధ్రభారతీల్లో నిర్వహించిన కార్యక్రమంలో తెలుగు విశ్వవిధ్యాలయం వైస్ ఛాన్స్ లర్ వెలుదండ విద్యానందరావు, గజల్ సాహిత్య వేధిక అధ్యక్షుడు ఇరివింటి వెంకటేశ్వరశర్మతో పాటు పలువురు ద్యావరి నరేందర్ రెడ్డి కి పురస్కారంను అందచేసి ఘనంగా సన్మానించారు. రెండు దశాబ్దాలుగా గజల్ ప్రక్రియల్లో విశేషంగా కృషి చేస్తూ భక్తి, అభ్యుదయ, ప్రణయ భావాలతో గజళ్లు రచన చేస్తున్నందుకు పురస్కారంను అందిస్తున్నట్లు వారు తెలియచేశారు. తెలుగు గజల్ ప్రక్రియను భక్తిమార్గంలో నడిపించిన ద్యావరి నరేందర్ రెడ్డి యువ కవులకు మార్గనిర్దేశం చేసారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు రెంటాల శ్రీ వెంకటేశ్వరరావు, సుబ్రమానేశ్వర శర్మ ,గడ్డం శ్యామల, కొరుప్రోలు మాధవరావు, వెన్నెల సత్యం, గజల్ గాయకుడు కేసీ రాజు, కృష్ణ తో పాటు పాల్గొన్నారు.

## ఆడబిడ్డల వివాహానికి అండగా ఉంటాం..

### ◆మాజీ సర్పంచ్ శాంతి తులసీరామ్



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 03)**

ఆడబిడ్డల వివాహానికి అండగా ఉంటామని పటేల్ చెరువు తండా మాజీ సర్పంచ్ శాంతి తులసి రామ్ అన్నారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని పటేల్ చెరువు తండాలో విస్లావత్ శాంతి బాయ్, బాబ్యనాయక్ కుమార్తె జ్యోతి వివాహానికి శాంతి తులసి రామ్ పెళ్లి కానుకగా ఒక క్వింటాల్ బియ్యం, 15 కేజీల మంచి నూనె ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శాంతి తులసి రామ్ మాట్లాడుతూ.. పదవిలో ఉన్నప్పుడు ఎలాగైతే ఈ కానుక అమలు చేయడం జరిగిందో ఇప్పుడు అదే విధంగా అందరికీ సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నేనావత్ చందర్, నేనావత్ ఠాగూర్ సింగ్, రవి, విస్లావత్ లక్ష్మీబాయి, రామచందర్, విస్లావత్ సురేష్, గణేష్, లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 03)**

నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసాని భీంరెడ్డి అన్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని గొల్ల వెంకటమ్మ అకస్మాత్తుగా మరణించడంతో స్థానికుల ద్వారా విషయం తెలుసుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపత్కాలంలో ఉన్న వారిని ఆదుకునేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆనందం, స్థానికులు గొల్ల నారాయణ తదితరులు ఉన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం....

### మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై.మహేందర్ రెడ్డి

**మోమిన్ పేట్,మేజర్ న్యూస్( మే3):**

ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఆసరాగా నిలుస్తుంది మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై.మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో 8 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ 4 లక్షల 40వేల రూపాయలు చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రమాదకరమైన వ్యాధులతో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ వర్తిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ పటేల్ ,మండల ప్రధాన కార్యదర్శి సురేందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్, సీనియర్ నాయకులు మహంతు స్వామి ,అప్సర్ ,రఘురాం రెడ్డి ,ప్రేమ్, రాహుప్ బాబా, సాంసంగ్ తదితరులు పాల్గొన్నారు.



# కేతేశ్వర్ మహారాజ్ ప్రజలకు ధార్మిక మార్గదర్శకులు

- యువత సనాతన ధర్మ విలువలు నేర్పించడంలో కేతేశ్వర్ మహారాజ్ సేవలు చిరస్మరణీయం
- భారతీయ జనతా పార్టీ మహేశ్వర నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 03): వేదాలు, శాస్త్రాలు పురాణాలు తదితర హిందూ గ్రంధాలలో కేతేశ్వర్ మహారాజ్ కు విశేష పాండిత్యం ఉందని నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. యువతకు సనాతన ధర్మ విలువలు నేర్పించడంలో కేతేశ్వర మహారాజ్ సేవలు చిరస్మరణీయమని భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఈ సందర్భంగా తెలియజేశారు. శనివారం నాడు మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజాభవన్ లో భాగ్యనగర్ సికింద్రాబాద్ రాజ్ పురోహితుల సమాజం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ కేతేశ్వర్ మహారాజ్ పుణ్యతిథి సందర్భంగా నిర్వహించిన సమరోహంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందేల శ్రీరాములు ముఖ్యఅతిథిగా హాజరై మహారాజుల చిత్రపటానికి పూలమాలవేసి వారి సేవలు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అందేల శ్రీరాములు మాట్లాడుతూ... శ్రీ శ్రీ కేతేశ్వర్ మహారాజ్ ప్రజలకు ధార్మిక మార్గదర్శ కులుగా నిలిచారని, వేదాలు శాస్త్రాలు పురాణాలు తదితర హిందూ గ్రంధాలలో ఆయనకు విశేష పాండిత్యం ఉండేదని తెలిపారు. సమాజంలోని యువతకు సనాతన ధర్మ విలువలు నేర్పించడంలో ఆయన కీలకపాత్ర పోషించారని అన్నారు. సమసమాజ ఐక్యత కోసం వారు అనేక గ్రామాలలో పట్టణాలలో సత్సంగాలు, సామూహిక పూజలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి సామాజిక బంధాన్ని బలపరిచారని తెలిపారు. సమాజంలో సేవ చేయడమే లక్ష్యంగా పనిచేశారని ఆయన కీర్తిని కొనియాడారు. మహారాజ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని అనేక మంది యువకులు ధార్మిక మార్గంలో అడుగులు వేశారని వారి సేవలు జీవన మార్గం రాజ్ పురోహిత సమాజానికే కాదు భారతీయ సంస్కృతికి కూడా గొప్ప ఆస్తి అని ఈ సందర్భంగా కేతేశ్వర్ మహారాజ్ ని స్మరించుకోవడం అందరి బాధ్యతగా భావించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రాజ్ పురోహిత సమాజ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, ఎందరో వక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థి చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే సబితారెడ్డి



కందుకూరు,మేజర్ న్యూస్ ( మే 03): ఇంటర్‌లో ఫెయిల్ అయి ఆత్మహత్య చేసుకున్న మల్లెపల్లి పూజశ్రీ కుటుంబాన్ని మాజీ మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్త పరిచారు. కందుకూరు మండలం దెబ్బడగూడ గ్రామానికి చెందిన మల్లెపల్లి పూజశ్రీ ఇంటర్ ఫెయిల్ అయ్యానని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని చికిత్స పొందుతూ మరణించింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సబితారెడ్డి శనివారం దెబ్బడగూడ గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచి ఆర్థిక సహాయం అందించారు.ఎమ్మెల్యే వెంట మాజీ సర్పంచ్ దేరంగుల జంగయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్, నాయకులు సురసాని రాజశేఖర్‌రెడ్డి, రామిడి రామ్‌రెడ్డి, తాండ్ర ఇందిర, దేవేందర్, పొట్టి ఆనంద్, పిట్టల పాండు, తాళ్ల కార్తిక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, చంద్రశేఖర్,బండ నర్సింహ, కంద నర్సింహ, రాఘవేందర్, శ్రీను,రాఘవేందర్ గౌడ్, తుకారామ్, ముఖీం తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన హ్యాపీ స్కాలర్స్ విద్యార్థులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 03): నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని హ్యాపీ స్కాలర్స్ స్కూల్ విద్యార్థులు ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో సత్తాచాటారు. ఈ మేరకు పాఠశాల కరస్పాండెంట్ పట్టి ఆనంద్ మాట్లాడుతూ.. తమ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఉ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు ప్రస్తుత సమాజ పరిస్థితులను సైతం వివరిస్తూ వారిని తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఫలితాల్లో 545/600, తబుస్సం సుల్తానా 504/600, కావ్య 502/600, పి.వినయ్ 501/600 లతో సత్తా చాటారు. ఈ మేరకు విద్యార్థులను అభినందించారు.

# తుమ్మల పల్లి గ్రామం నుండి రోడ్డు కిరువైపుల చెట్లను నాటిన సలీమ్ పటేల్



జిల్లేడు- చౌదరి గూడెం, మేజర్ న్యూస్: ( మే.:4): చౌదరి గూడెం మండల పరిధిలోని తుమ్మల పల్లి గ్రామంలో గత నాలుగు సంవత్సరాల క్రితం ఆ గ్రామానికి చెందిన సలీమ్ పటేల్ చెట్లను నాటి ఇంచారు. గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకం కింద చెట్లను నటుతున్న సమయంలో సలీమ్ పటేల్ ఆ చెట్లను నాట వద్దని చెప్పి అతను ప్రైవేటు నుండి ఆంధ్రప్రదేశ్ లో నీ పశ్చిమ గోదావరి జిల్లాలోని కడియం నర్సరీ, నుండి మరియు అప్పటి మెదక్ జిల్లాలో నీ సంగారెడ్డి నుండి భారీ ఎత్తున, మర్రి చెట్టు లు, మామిడి, రాగి. చింత చెట్టు లను, అల్లనేరెడు, వేప చెట్లను దాదాపు అప్పట్లో లక్ష రూపాయల తో సలీమ్ పటేల్ తెచ్చారని ఆ గ్రామ బంగారు అంజయ్య ఓ ప్రకటనలో తెలిపారు. సలీమ్ పటేల్ పౌన్ దేస్ శాన్ ద్వారా తెచ్చారు. గ్రామానికి చెందిన కొందరు నాయకులు ముందుకు వచ్చి మేము కూడా డొనేషన్ చేస్తామని అన్నారు. మొక్కలను నా టి న తరువాత సొంత కర్చులతో ట్రాక్టర్ తో నీళ్ళు పోయించారు. ప్రస్తుతం ఆ రోడ్డు మీద వెళ్తున్నా వారు ఆ చెట్ల కింద సేద తీర్చుకుంటున్నా రు. సలీమ్ పటేల్ కు కొంత మంది వారికి ఎంతో కొంత తోచిన కాడికి 30. వేల రూపాయల వరకు ఇచ్చారని ఆయన తెలిపారు. ఆ కార్యక్రమంలో మంగు నవీన్ రావు, పట్వారీ రాములు, కక్కునురి బాల్ రాజు గుప్త, పి. బి. సమెల్, డాక్టర్ రాములు, పిట్ట ప్రేమ్ కుమార్. ఎం పి టి సి పిట్ట రజిత వెంకటయ్య. హైమాథ్. బంగారు పాపయ్య. బంగారు పోచయ్య. వడ్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నా రని బంగారు అంజయ్య వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.



# వడగళ్ల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

★సర్పంచుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 03): వడగళ్ల వానతో పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి, పంట నష్టం అంచనా వేయాలని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం రాత్రి ఈదురుగాలులు, వడగల్లులతో కురిసిన భారీ వర్షానికి మండలంలోని పలు గ్రామాలలో రైతులు చేతికొచ్చిన పంటను నష్టపోయారని అన్నారు. శనివారం మండలంలోని ఏక్వాయిపల్లి, మర్రిపల్లి,ముద్విన్ గ్రామాలలో వడగళ్ల వర్షంతో దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఏక్వాయిపల్లి గ్రామంలో కురిసిన వడగళ్ల వానకు సుమారు 200 ఎకరాల్లో వరిపంట దెబ్బతిన్నదన్నారు. పంటనష్టం కారణంగా రైతులు చేసిన అప్పులు ఎలా తీర్చాలో పాలుపోని స్థితిలో వారి కుటుంబాలు ఆందోళనకు గురవుతున్నట్లు లక్ష్మీనర్సింహ్మారెడ్డి విచారం వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం పంట దెబ్బతిన్న గ్రామాలలో పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పంట నష్టాన్ని అంచనా వేయాలని కోరారు.పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ.40 వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే అందేవిధంగా స్థానిక శాసనసభ్యులు ప్రత్యేక చొరవ చూపాలని లక్ష్మీనర్సింహ్మారెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోగు వీరయ్య, లాల్‌కోట నర్సింహ్మాగౌడ్, రైతులు వీరయ్య, బిక్షపతి, నర్సింహ, యాదయ్య, బాలయ్య, కృష్ణయ్య, నర్సింహ, జంగయ్య,సురేష్ పాల్గొన్నారు.

# "పది"లో ఉత్తమ ప్రతిభకనబర్చిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ అభినందనలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 03): పదవతరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభకనబర్చి మండల టాపర్లుగా నిలిచిన ఇర్విన్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలతో పాటు మండలంలో మొదటి 10 ర్యాంకులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అభినందించినట్లు మాడ్గుల మండల విద్యాధికారి సర్ధార్‌నాయక్ తెలిపారు. ఈమేరకు కొంగరకలాన్ కలెక్టర్ కార్యాలయంలో మాడ్గుల మండలంలో మొదటి 10 ర్యాంకులు సాధించిన అదేవిధంగా రంగారెడ్డి జిల్లాలో టాప్ 15 ర్యాంకులలో నాలుగు ర్యాంకులు సాధించిన ఇర్విన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభను ఆయన కొనియాడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యా ర్థులం దరికి బాసర ట్రిపుల్ ఐటి, రాష్ట్రంలోని అత్యుత్తమ కళాశాలలో ఉన్నత చదువులు చదువుకోవడానికి సీట్లు లభి స్తాయని, ఆ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించినట్లు ఎంఇఓ వివరించారు. ఈ సందర్భంగా తనతో పాటు ఇర్విన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లందం పర్వతాలుతో కలిసి జిల్లా టాపర్లుగా, మాడ్గుల మండల టాపర్లుగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులు రాజమౌని అశ్విని, మారం సౌమ్యశ్రీ, పాలకూర్ల స్పందన, సామల రమ్యశ్రీ, మరల శ్వేత, మహమ్మద్ జునైద్, ఆకుతోట స్నోహిత్, ఆకుతోట స్రోహిత్, కేశమౌని వైష్ణవి, కేశముని పావనిలను శాలువాలతో సత్కరించి కలెక్టర్ అభినం దించినట్లు ఎంఇఓ సర్ధార్‌నాయక్ వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, నందన, అర్చన, శ్రీలక్ష్మి, బాలు నాయక్, మహేష్, విగ్నేశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నట్లు ఎంఇఓ వివరించారు.

## మండల టాపర్లుగా నిలిచిన ఇర్విన్ విద్యార్థినీలను సత్కరించినట్లు తెలిపిన ఎంఇఓ సర్ధార్‌నాయక్

# అనుమతులు లేని శ్రద్ధ డీ-అడిక్షన్ సెంటర్ సీజ్

## ◆17 మంది బాధితులు గుర్తింపు లిమేడిపల్లి లోని శ్రద్ధా కేంద్రం సీజ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే 03): నల్గొండ జిల్లాకు చెందిన యువకుడి మృతిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని అనధికార డీ-అడిక్షన్ సెంటర్లపై అధికారులు దాడులు చేపట్టారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఉమా గౌరీ, మహిళా అభివృద్ధి %ఆ% బాలల సంక్షేమశాఖ అధికారులతో కూడిన బృందం శనివారం మేడిపల్లి మండలంలోని పర్వతాపూర్, మల్లికార్జుననగర్ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించింది. మల్లికార్జుననగర్‌లోని డోర్ నం. 1-83 వద్ద ఉన్న శ్రద్ధా డీ-అడిక్షన్ రిహాబిలిటేషన్ సెంటర్ అనుమతుల్లేకుండా నడుస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ కేంద్రాన్ని శ్రీ మధు కుమార్ కొర్లపాటి అనే వ్యక్తి నడుపుతున్నాడు. ఇతనికి ఎలాంటి వైద్య అర్హతలు లేవని అధికారులు తేల్చారు. కేంద్రంలో మొత్తం 17 మంది రోగులు ఉన్నారు. వీరికి అనధికారికంగా మందులు, ఇంజెక్షన్లు ఇవ్వడం, చికిత్స పేరిట సేవలు అందించడం జరుగుతోందని గుర్తించారు.వెంటనే బాధితుల తల్లిదండ్రులు, సంరక్షకులను సంప్రదించి వారిని వారి ఆధీనానికి అప్పగించారు. ఇద్దరిని అనుమతులున్న ఇతర కేంద్రాలకు తరలించారు. శిక్షణ పొందని సిబ్బంది, నకిలీ వైద్యుల ద్వారా సేవలు అందించడం, తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇవ్వడం కేంద్రంలో కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు.సంబంధిత చట్టాలను ఉల్లంఘించినందుకు, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు రూల్ 8(2)(9)క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టం సెక్షన్లు 9, 11, 12(2) పై కేంద్రాన్ని అధికారులు తక్షణమే సీజ్ చేశారు.అనధికారిక కేంద్రాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. తప్పనిసరిగా రిజిస్టర్ చేసిన, అర్హతలు కలిగిన వైద్యుల సేవలకే మొగ్గు చూపాలి" అని డాక్టర్ ఉమా గౌరీ తెలిపారు.ఈ తనిఖీల్లో జిల్లా ఉప వైద్యాధికారిణి డా. సత్యవతి, సీడీపీఓ స్వాతి, సూపర్వైజర్లు వెంకటేశ్వర రెడ్డి, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బులేరో, బైకు ఢీ అక్కడికక్కడే యువకుడు మృతి....

### ◆మృతుడు రాళ్ళగుడిపల్లి కి చెందిన సుభాష్



మోమిన్ పేట్ ,మేజర్ న్యూస్ (మే03) : బులేరో, బైకు ఢీ కొని ఓ యువకుడు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన మోమిన్ పెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు ,స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.... మోమిన్ పేట మండలం రాళ్ళగుడుపల్లి గ్రామానికి చెందిన మొల్లని సుభాష్ (30) శుక్రవారం రాత్రి బూరుగుపల్లి నుండి ద్విచక్ర వాహనం ద్వారా స్వగ్రామానికి వెళు తుండగా రాళ్ళగుడుపల్లి వైపు నుండి కల్లు సరఫరా చేసుకుంటూ వస్తున్న బులేరో వాహనం నడిపే డ్రైవర్ అజాగ్రత్తతో, అతి వేగంగా వస్తూ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో సుభాష్ బైక్ నుజ్జు నుజ్జయి సుభాష్ ముఖానికి, తలకు తీవ్ర గాయాలతో రోడ్డు పక్కన పొలంలో ఎగిరి పడిపోయి అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సుభాష్ తండ్రి మొల్లని నర్సయ్య శనివారం మోమిన్ పేట్ పోలీసులకు పిర్యాదు చేశాడు. ఇట్టి పిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ అరవిండ్ స్థానిక విచారణ సేకరించి పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అరవింద్ తెలిపారు.

## కీసర మండలంలో రెవెన్యూ సదస్సులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే, 3):

- మే 5 నుంచి 13 వరకు గ్రామాల వారీగా నిర్వహణ
- ప్రజలు భూ సమస్యలను పరిష్కరించుకోవాలి:కలెక్టర్ గౌతం



భూభారతి (రికార్డు) చట్టం 2025ను పైలట్ ప్రాజెక్ట్‌గా అమలు చేసేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కీసర మండలాన్ని పైలట్ మండలంగా ఎంపికచేసి ప్రతి రెవెన్యూ గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు. మే 5వ తేదీ నుంచి 13వ తేదీ వరకు గ్రామాల వారీగా ఈ సదస్సులు నిర్వహిస్తామని పేర్కొన్నారు.అర్జీదారుల నుండి భూ సంబంధిత దరఖాస్తులు స్వీకరించి, అదే రోజున పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా అధికారులు కసరత్తు ప్రారంభించారు. రెవెన్యూ శాఖ మంత్రి సూచనలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన ఈ కార్యక్రమానికి కీసర మండలంలో శుభారంభం కానుంది.

గ్రామాల వారీ షెడ్యూల్ ఇలా: మే 5: ధర్మారం, నర్సంపల్లి మే 6: తిమ్మాయిపల్లి, యాద్గార్పల్లి ఈస్ట్, వెస్ట్ మే 7: చీర్యాల్, కీసర మే 8: హరిదాస్పల్లి, కీసర దయారా మే 9: అహ్మద్గూడ్, నాగారం, భోగారం మే 12: కుందనపల్లి, రాంపల్లి మే 13: గోదుమకుంట ప్రతి రోజూ ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ఈ సదస్సులు కొనసాగనున్నాయని అధికారులు తెలిపారు. రైతులు, భూదారులు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు.

## తాండూరు లో ప్రతి వీక్ పోలీస్ పరేడ్....

### ◆మంచి సంబంధాలు కొనసాగెందుకే పరేడ్



తాండూరు రూరల్ సీఐ నాగేష్ వెల్లడి

తాండూరు, మేజర్ న్యూస్(మే 03): తాండూరు సబ్ డివిజన్ పోలీస్ లు ప్రతివారం పరేడ్ నిర్వహించడానికి శ్రీకారం చుట్టారు.తోటి పోలీస్ లతో మంచి సంబంధాలు కొనసాగించేందుకే ఈ కార్యక్రమంను ప్రారంభించారు.వికారాబాద్ జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి,తాండూరు డిఎస్పి బాల కృష్ణరెడ్డిల ఆదేశాలు, సూచనల మేరకు పరేడ్ నిర్వహించే కార్యక్రమంను చేపట్టారు.ఇందులో భాగంగానే తాండూరు టౌన్ లోని విలియమున్ పాఠశాల గ్రౌండ్ లో శనివారం నాడు పరేడ్ నిర్వహించారు.ఈ కార్యక్రమం తాండూరు రూరల్ సీఐ నగేష్ ఆధ్వర్యంలో సాగింది.ఈ సందర్భంగా రూరల్ సీఐ నగేష్ మాట్లాడుతూ.... ఎస్పి,డిఎస్పి ల ఆదేశాల మేరకు పరేడ్ కార్యక్రమంకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు.ప్రతివారం లో ఒక్క రోజు ఈ సబ్ డివిజన్ లోని తాండూరు టౌన్, రూరల్ లోని పెద్దేముల్, యాలాల, బషీరాబాద్,కరణ్ కోట్, పోలీస్ స్టేషన్స్ కు చెందిన పోలీస్ లతో పరేడ్ నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈ పరేడ్ కార్యక్రమంలో మంచి సంబంధాలు కొనసాగుతాయి అని సీఐ నగేష్ పేర్కొన్నారు.ఈ పరేడ్ లో ఎస్ఐ లు విట్టల్ రెడ్డి,గిరి,శంకర్, రమేష్ శ్రీధర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## నిజాయితీకి నిదర్శనంగా బుచ్చిబాబు.....

శామీర్ పేట, మేజర్ న్యూస్ (మే03):

### ఏటీఎంలో వచ్చిన రూ.10,000ను పోలీసులకు అప్పగించిన ఉదంతం



మేడ్చల్ జిల్లా తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని శామీర్ పేటలో వల్లభ బుచ్చిబాబు అనే వ్యక్తి తన నిజాయితీతో అందరిని ఆకట్టుకున్నారు. శనివారం ఆయన ఎస్బీఐ ఏటీఎంలో నగదు డ్రా చేయడానికి వెళ్లగా, తన కార్డు యంత్రంలో వేయగానే ముందుగా ఎవరో విత్‌డ్రా చేసిన రూ.10,000 నగదు బయటకు వచ్చింది.ఆ డబ్బులు తనవి కావని అర్థం చేసుకున్న బుచ్చిబాబు తక్షణమే శామీర్ పేట పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి విషయం తెలియజేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఎస్బీఐ బ్రాంచ్‌ను సంప్రదించి సీసీ కెమెరా ఫుటేజీలు పరిశీలించారు. దాంతో డబ్బులు మిస్ అయిన వ్యక్తిగా శామీర్ పేట గ్రామానికి చెందిన మహమ్మద్ నజీర్‌ను గుర్తించారు.ఆపై ఎస్సై హరిక నగదును బాధితుడికి స్వయంగా అందజేశారు. బుచ్చిబాబు చేసిన ఈ నిజాయితీ పట్ల శామీర్ పేట పోలీసులు, గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు. "ఇలాంటి చర్యలు సమాజంలో విశ్వాసాన్ని పెంపొందిస్తాయి" అంటూ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## జిల్లాలోని ప్రతి కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం సేకరించేందుకు చర్యలు తీసుకోవాలి....

### జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 03): జిల్లాలోని ప్రతి కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం సేకరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు.శనివారం వరి ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్ష అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలోని 129 కొనుగోలు కేంద్రంలో ధాన్యం సేకరణకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రైతులు కష్టపడి పండించిన పంట వర్షాల ధాన్యం తడిసిపోకుండా కావలసిన తాడిపత్రీలు, సంచులను అందుబాటులో ఉంచుకోవాలని ఆయన తెలిపారు. ధాన్యాన్ని సేకరించేందుకు హమాలీలను పెంచుకోవాలని సూచించారు. ధాన్యం రవాణా చేసేందుకు వాహనాలను సిద్ధం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, మార్కెటింగ్ ఏడి సారంగపాణి, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, జిల్లా సహకార అధికారి నాగార్జున, డీసీఎంఎస్ అధికారి శ్యామ్ సుందర్ రెడ్డి, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## తెలంగాణలో పంచాయతీల నిర్వహణ భారం అంతా

# పంచాయితీ కార్యదర్శులపైనే



- ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రం నుంచి ఆగిన నిధులు
- రెండున్నరేండ్లుగా స్టేట్ ఫైనాన్స్ నిధులా ఊసే లేదు
- మెయింటెనెన్స్ పనుల కోసం సొంతంగా ఖర్చుపెడుతున్న కార్యదర్శులు
- ఒక్కో సెక్రటరీపై రూ.3 లక్షల నుంచి 10 లక్షల దాకా అప్పు
- తెలంగాణ పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపాల్ వెంకట్

**చౌడాపూర్,మేజర్ న్యూస్ (మే 03 ):**

తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రం నుంచి పల్లెలకు రావాల్సిన నిధులు ఆగిపోయాయి.గత సంవత్సరం జనవరి నుంచి ఇదే పరిస్థితి కొనసాగడంతో,ఇటు రెండున్నరేండ్లుగా రాష్ట్రం నుంచి స్టేట్ ఫైనాన్స్ నిధులు కూడా రావడం లేదు.మరోవైపు ఆస్తిపన్నులు వసూలు కావట్లేదు. దీంతో పంచాయతీల నిర్వహణ భారం అంతా కార్యదర్శులపై పడింది.నిధుల్లేక పల్లెల్లో అభివృద్ధి పనులు చేసే పరిస్థితి లేదు. పారిశుధ్య పనులు,తాగునీటి సరఫరా,ట్రాక్టర్ మెయింటనెన్స్, డీజిల్,ట్యాంకుల క్లోరినేషన్,బ్లీచింగ్,మోటార్ల రిపేర్ లాంటి పనులకు సెక్రటరీలు తమ జేబుల్లోంచి ఖర్చు చేయాల్సి వస్తున్నది.రెండేండ్లుగా ఇదే పరిస్థితి ఉండడంతో ఒక్కొక్కరు రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షల దాకా అప్పులు చేశామని కార్యదర్శులు వాపోతున్నారు.అప్పులు తెచ్చి పనులు చేస్తున్నా కొందరు ఉన్నతాధికారులు ఫీల్డ్విజిట్ పేరుతో ఎక్కడో ఓ లోపం పట్టుకొని తమపై చర్యలు తీసుకుంటున్నారని,ఇది ఎంత వరకు సమంజసమని సెక్రటరీలు ప్రశ్నిస్తున్నారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇచ్చిన హామీ మేరకు కనీసం స్టేట్ ఫైనాన్స్ నిధులైనా విడుదల చేసి అప్పుల బాధ నుంచి తమకు విముక్తి కల్పించాలని కోరుతున్నారు.

### పంచాయతీలకు రూ.6,500 కోట్లు పెండింగ్

పంచాయతీలకు గతేడాది ఫిబ్రవరిలో పాలకవర్గాల గడువు ముగిసింది.ఏడాది దాటినా ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్ర ఆర్థిక సంఘం నుంచి నిధులు ఆగిపోయాయి.అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి మొత్తం రూ.1,514 కోట్లు పెండింగ్లో



ఉన్నాయి.పాలకవర్గాలు కొలువుదీరితే తప్ప ఈ నిధులు వచ్చే పరిస్థితి లేదు.రెండున్నరేండ్లుగా దాదాపు రూ.5 వేల కోట్ల స్టేట్ ఫైనాన్స్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదు.గత బీఆర్ఎస్ హయాం నుంచే ఈ పరిస్థితి ఉంది.అప్పటి సర్పంచులు అప్పు చేసి పల్లెల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టగా,దానికి సంబంధించిన బిల్లులు నేటికీ చెల్లించకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు.15 నెలల కింద కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పంచాయతీలు గాడిన పడ్తాయని అందరూ భావించారు.గతంలో కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులైనా వచ్చేవి.కానీ ఎన్నికలు జరగకపోవడంతో ఆ నిధులు కూడా రాకపోవడంతో పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడినట్లు అయింది.

### నిర్వహణ భారమంతా పంచాయితీ కార్యదర్శులదే

సర్పంచుల పదవీకాలం ముగియడంతో పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలన నడుస్తున్నది.ఒక్కో అధికారికి నాలుగైదు గ్రామాల బాధ్యతలు ఉండడంతో ఇప్పుడు పంచాయతీల నిర్వహణ భారమంతా పంచాయతీ కార్యదర్శలపై పడింది.కేంద్రం, రాష్ట్రాల నుంచి నిధులు రాకపోవడం,టార్గెట్ మేరకు ఆస్తిపన్నులు వసూలు కాకపోవడంతో కార్యదర్శులే అప్పులు చేసి పంచాయతీలను నిర్వహిస్తున్నారు.ప్రధానంగా ఇంటింటా చెత్త సేకరణకు ట్రాక్టర్ను గ్రామంలోకి పంపాలంటే అందులో డీజిల్ పోయించాల్సి ఉంటుంది. నెలనెలా డీజిల్కు రూ.10 వేల నుంచి20 వేలకు పైగా ఖర్చుచేయాల్సి వస్తోంది.చాలా గ్రామాలకు మిషన్ భగీరథ నీళ్లు అందడం లేదు.దీంతో లోకల్గా బోర్లు,మోటార్లు,పైపుల రిపేర్లు చేయించక తప్పట్లేదు. రహదారులపై మొరం పోయించడం,గుంతలు పూడ్చడం,మొక్కలకు నీళ్లు పట్టడం,స్ట్రీట్ లైట్ల నిర్వహణ లాంటి పనులు సరేసరి.ప్రత్యేక అధికారుల పాలనలో ఏ చిన్న మీటింగ్ జరిగినా తమ జేబు నుంచే పెట్టుకోవాల్సి వస్తోందని కార్యదర్శులు వాపోతున్నారు.ఇలా ఒక్కో నెలకు రూ.50 నుంచి రూ.80 వేల వరకు,పెద్ద పంచాయతీలకు రూ.లక్ష నుంచి రూ.ఐదు లక్షల వరకు మెయింటెనెన్స్ ఖర్చవుతున్నదని చెప్తున్నారు.ఈ క్రమంలోనే ఒక్కొక్కరు రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షల దాకా అప్పు చేశామని వాపోతున్నారు.

తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరుగుతున్నయ్

ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో పల్లెల్లో సమస్యలు పరిష్కరించలేకపోతున్నారు.చాలా మంది సెక్రటరీలు లక్షల్లో అప్పులు తెచ్చి పనులు చేయాల్సి వస్తున్నది.తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపో వడంతో ఇబ్బందులు పడ్తున్నరు.వారి కుటుంబాల పోషణ కూడా కష్టంగా మారింది.సర్కారు వెంటనే స్పందించి,నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపాల్ వెంకట్ డిమాండ్ చేశారు.

### స్టేట్ ఫైనాన్స్ నిధులు విడుదల చేయాలి

జీపీలకు నిధులు రాకపోవడంతో వాళ్ళ జీతాలు పోగా,మీదంగ అప్పులు తెచ్చి పనులు చేస్తున్నారు.ట్రాక్టర్ డీజిల్,మోటార్లు,పైపులైన్ల రిపేర్లకు మా జేబులోంచి పెడుతున్నం అంటూ పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కేంద్రం నుంచి నిధులు రాకుంటే కనీసం రాష్ట్ర ప్రభుత్వమైనా స్టేట్ ఫైనాన్స్ నిధులు విడుదల చేయాలని అన్నారు.కార్యదర్శులపై పనిభారం తగ్గించాలి.2019లో ఉద్యోగంలో చేరిన వాళ్లకు సర్వీస్ కాలం కలిపి,ఒకేసారి రెగ్యులరైజేషన్ డేట్ ఇవ్వాలి అని తెలంగాణ పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపల్ వెంకట్ అన్నారు.



## చౌదరిగూడెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జై బాపు, జై భీమ్ జై సంవిధాన

# అవగాహన కార్యక్రమం......



**జిల్లేడు చౌదరి గూడెంమేజర్ న్యూస్( మే03):**

చౌదరి గూడెం మండల పరిధిలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు ఆధ్వర్యంలో శనివారం నాడు జై బాపు, జై భీమ్ , జై సంవిధాన కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు మండలఇంఛార్జి లు బాల్ రాజు గౌడ్, మాజీ జెడ్ పి టి సి విశాల శ్రవణ్ రెడ్డి, నియోజక వర్గ బి సి సేల్ అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్. కొమ్ము కృష్ణ. సుదర్శన్ గౌడ్. లు హాజరైనారు. షాద్ నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్ రాజు గౌడ్ మాట్లా డుతూ....మండల పరిధిలోని 24 గ్రామాల అధ్యక్షులు ఈ రోజు నుండి ప్రతి గడపకు వెళ్లి ప్రతి ఒక్కరికి జై బాపు జై భీమ్ జైసంవిధాన్ కార్యక్రమము గురించి అవగాహన కల్పించాలని బాల్ రాజు గౌడ్ తెలిపారు. ఎవరైనా గ్రామ అధ్యక్షుడు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల ను లబ్ధిదారులకు వివరించకుంటే స్థానిక మండల అధ్యక్షుడు రాజు తెలుపాలని ఆయన తెలిపారు. అతనిని తొలగించి వేరే వ్యక్తిని నియమించే హక్కు రాజుకు ఉందని బాల్ రాజు గౌడ్ తెలిపారు. మాజీ ఎం పి టి సి కొమ్ము కృష్ణ మాట్లా డుతూ....ఈ నెల 7న మండల పరిధిలోని కాసులబాద్, ఎదిర, రవిర్యాల గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సం విధన్ కార్యక్రమం జరుగుతుందని కొమ్ము కృష్ణ తెలిపారు. బి సి సెల్ తాలూకా అధ్యక్షుడు ఎన్.చంద్రశేఖర్ మాట్లాడుతూ... ఈ మండల కమిటీ సభ్యులు ఈ రోజు నుండి అన్ని గ్రామాల లో సమావేశాలు నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ నెల 7 న ఉదయం 7 గంటలకు కసులబద్ గ్రామంలో జన సమీకరణ చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మన ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకరన్న హాజరవుతారని చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమం ను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ నియోజక వర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పిట్ట రజిత,మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రసిడెంట్ భాస్కర్, హజ్జ్, ఏల్లేశ్వరే,మాసులా సత్తయ్య, మాజీ సర్పంచ్ బాల్ రాజు, శివ కుమార్,రావిర్యాల శ్రీశైలం, గాలి గూడ మాజీ సర్పంచ్ యాదయ్య,యాదగిరి గౌడ్, సలీమ్ చౌదరి గూడెం మాజీ ఉప సర్పంచ్ కాలీల్ ,కాసులబాద్ ఉప సర్పంచ్ ధీమా రాజేష్, పధ్మరం నర్సింలు, రామకృష్ణ ,అమృతం ,దామోదర్,జి. నర్సిహ్మారెడ్డి, పాపయ్య,రవి కుమార్, భీమ్ రాజ్,అప్ప రెడ్డి గూడ శ్రావణ్ రెడ్డి, బంగారు అంజయ్య, హర్షద్, అజమ్ పటేల్, సుందూ రాములు, తదితరులు పాల్గొన్నారు.

## శంకర్ పల్లి మండలం కురుమ సంఘం అధ్యక్షుడిగా బండమీది వెంకటయ్య......

**శంకర్ పల్లి,మేజర్ న్యూస్ (మే03):**

కురుమలు ఐక్యంగా ఉండి ఒకే తాటికీ వచ్చి, కురుమల హక్కులను సాధించుకోవాలని కురుమ సంఘం మండల నూతన అధ్యక్షుడు బండ మీది వెంకటయ్య అన్నారు. శనివారం రోజున శంకర్పల్లి మండలం కురుమ సంఘం నాయకుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. శంకర్పల్లి మండలం కురుమ సంఘ అధ్యక్షునిగా బండమీది వెంకటయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింలు,బిజెపి మండల అధ్యక్షుడు భయానంద్, మోకిలా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సత్యం, మాజీ ఎంపీపీ నర్సింలు, వైస్ ఎంపీపీ వెంకటేష్,పిల్లిగుండ్ల ఉపసర్పంచ్ ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం యూత్ అధ్యక్షులు మహిపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, మాజీ సర్పంచ్ ఐలయ్య, సత్తయ్య, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ సహకారంతో ఉద్యానవన పంటలు

## ◆పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ సృజన



**నవాబు పేట్, మేజర్ న్యూస్ (మే 03):** ఉపాధి హామీ కింద ఉద్యానవన పంటలు వేసుకునేందుకు ప్రోత్సహించాలని పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ సృజన అధికారులకు సూచించారు. మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పనులను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధి హామీ కూలీలతో ముఖాముఖిగా మాట్లాడుతూ.... ఉపాధి హామీ పనులు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కింద పొలాలకు కట్టలు వేసుకోవడమే కాకుండా చెక్ డ్యామ్ ల నిర్మాణాలను పెద్ద మొత్తంలో చేపట్టాలని ఆమె అధికారులకు సూచించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉపాధి హామీ పథకం కింద పనులు ఉండాలని ఆమె తెలిపారు . ఆదాయ వనరులు కల్పించే పంటలు సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని ఆమె సూచించారు. ఉద్యానవన పంటలతో పాటు మునగ, జామ , మామిడి, సీతాఫల్ పంటలను సాగు చేసుకుని మార్కెటింగ్ చేసేలా ప్రోత్సహించాలని ఆమె అధికారులు సూచించారు. పంచాయతి రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ పర్యటనలో భాగంగా వట్టి మీనపల్లిలోని హరితహారం నర్సరీ, నవాబ్ పెట్ గ్రామ సమీపంలో చేపడుతున్న ఫామ్ పాండ్ పనులను పరిశీలించారు. అదేవిధంగా ఉపాధి హామీ నిధుల సౌజన్యంతో నిర్మించిన పౌల్ట్రీఫాం ను కమిషనర్ ప్రారంభించారు. కమిషనర్ పర్యటనలో అదనపు కలెక్టర్ సుధీర్, డిఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, పంచాయత్ రాజ్ ఉమేష్, ఎంపీడీవో అనురాధ, ఏపీఓ లక్ష్మీదేవి, ఉపాధి హామీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాలి..

## ◆ సమాచార హక్కు చట్టం ఐక్యవేదిక
## ◆రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాకలి గోపాల్

**పూడుర్, మేజర్ న్యూస్ (మే 03):** ఉపాధి హామీలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్టం ప్రధాన కార్యదర్శి చాకలి గోపాల్,బీజేవైఎం శ్రీశైలం పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎంపీడీవో పాండు ను కలిసి ఎనికేపల్లి గ్రామంలో సర్వే నంబర్ 99 లో ఉపాధి హామీ పనుల్లో జరిగిన అక్రమాలపై చర్యలు చేపట్టాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర,రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొరకు ఉపాధి హామీ పనులు చేపట్టినట్లు తెలిపారు.అసైన్డ్ భూములు అమ్ముకుంటున్న వారి పొలాలలో ఉపాధి హామీ పనులు ఎలా చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణలో లేని కారణంగా అక్రమాలు జరుగుతున్నట్లు తెలిపారు. పంటసాగు చేసుకోని రైతులు, అసైన్డ్ భూములు అమ్ముకుంటున్న వారి పొలాలలో పనులు చేయొద్దని సూచించారు.ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఎంపీడీవో పాండును వివరణ కోరగా: ఏపీవో,టీఏలతో గ్రామంలో విచారణ జరిపి పరిశీలిస్తామన్నారు.

# అంబెడ్కర్ విగ్రహ ఆవిష్కరణ ను జయప్రదం చేయాలి...

## ◆అంబేద్కర్ సంఘం తాలూకా అధ్యక్షులు శ్రీనివాస్ వెల్లడి



**కొడంగల్, మేజర్ న్యూస్ (మే03):** వికారాబాద్ జిల్లా కేంద్రం లోని ఎన్నెపల్లి చౌరస్తాలో ఈ నెల 7న జరిగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్.అంబెడ్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ ను జయప్రదం చేయాలని అంబెడ్కర్ సంఘం తాలూకా అధ్యక్షుడు సీ.శ్రీనివాస్ అన్నారు. శనివారం కొడంగల్ లో విగ్రహ ఆవిష్కరణ పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఏపూరి సోమన్న తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, కృష్ణ, రాములు, అశోక్ కుమార్, విజయ్ కుమార్, సుభాష్ నాయక్, ఏర్పుల మోహన్, ఆనంద్ కుమార్, మ్యాతారి శ్రీనివాస్, కృష్ణ, హన్మంతు, శివప్ప, సాయిలు, రాజు, వెంకటయ్య,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం...

## పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి

**దోమ, మేజర్ న్యూస్ (మే03):**



ముఖ్యమంత్రి సహాయ నిధి బాధిత కుటుంబాలకు వరం లాంటిదని పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. దోమ మండలపరిధిలో ని గుముడాల గ్రామానికి చెందిన మాల కామన్ పల్లి అంజిలయ్య కు మంజూరైన రూ.22 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామచంద్ర రెడ్డి, గోపాల్ రెడ్డి, మాల దార పెద్ద అంజిలయ్య, మాల అంజిలయ్య, దార శ్రీను, వెంకటయ్య, దస్తయ్య,రామయ్య, రాములు,

# రేపటినుండి సేవాలాల్, మరియమ్మ జీవిత చరిత్ర వీధి నాటకం



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 03):** రేపటి నుండి కుల్కచర్ల మండల పరిధిలోని దీప్లా నాయక్ తండాలో గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, జగదాంబ దేవి వీధి నాటకం ప్రదర్శిస్తున్నట్లు శనివారం ఉత్సవ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సేవాలాల్ మహారాజ్, జగదాంబ దేవి జీవిత చరిత్రను అందరికీ అర్థమయ్యే రీతిలో ప్రదర్శించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ప్రాథమిక పాఠశాలను సందర్శించిన సీఎంవో....

**దోమ, మేజర్ న్యూస్ (మే03):** దోమ మండలపరిధిలో ని బొంపల్లి ప్రాథమిక పాఠశాలను శనివారం సీఎంవో రజిని సందర్శించారు. పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాన్ని, ఏఐ తరగతులను పరిశీలించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. వేసవి శిబిరంలో వెనకబడిన విద్యార్థులకు బొమ్మలు గీయడం, రంగులు వేయడం, కంప్యూటర్లో వివిధ రకాల యాక్టివిటీస్ చేయించాలని ఉపాధ్యా యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీసీడీఓ శ్రీదేవి, ఎంఈఓ వెంకట్, వెంకటయ్య, అఖిల్, అభిలాశ్ విద్యార్థులుపాల్గొన్నారు.



# సామాజిక అంశాలపై విద్యార్థులు చురుకైన పాత్ర పోషించాలి

## ◆హై కోర్టు న్యాయవాది శ్రీకాంత్



యువ పార్లమెంట్ కార్యక్రమంలో విద్యార్థులు అతిథులు.

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్( మే 03) :** విద్యార్థులు సామాజిక అంశాల పట్ల చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరం ఎంతైన ఉందని హై కోర్టు న్యాయవాది డి.శ్రీకాంత్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని యంనంపేట్ శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో తరుణ సభ పేరుతో యువ పార్లమెంట్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ మేరకు ముఖ్య అతిధిగ ఆయన పాల్గొని మాట్లాడుతూ..విద్యార్థులు పార్లమెంట్ వ్యవస్థలపై అవగాహన పెంపొందించుకోవడానికి ఇలాంటి వేదికలు ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక అంశాలపై ప్రజల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో యువ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.చి. శివారెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ప్రీతి జీవన్, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి నీట్ పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు...

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే03):**



నేడు జరగనున్న నీట్ (%NEET%) పరీక్షకు ఎలాంటి అవాంతరాలు లేకుండా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి తెలిపారు.వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని మొత్తం 5 పరీక్షా కేంద్రాలను గుర్తించామని, వీటిలో 1193 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. పరీక్ష మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగుతుందని ఆయన తెలియజేశారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, పరీక్షా కేంద్రాల వద్ద శాంతి భద్రతల రీత్యా సిఆర్పిసి సెక్షన్ 144 అమలులో ఉంటుందని తెలిపారు. ఎవ్వరూ పరీక్షా కేంద్రాల సమీపంలో అనవసరంగా గుమిగూడవద్దని, తల్లిదండ్రులు మరియు గార్డియన్లు అభ్యర్థులను డ్రాప్ చేసి వెంటనే ప్రదేశాన్ని విడిచిపెట్టాలని సూచించారు.పరీక్ష కేంద్రాల సమీపంలో ని జిరాక్స్ కేంద్రాలు మూసివేసి వేయాలని ఆయన ఆదేశించారు.

## ఎమ్మెల్యే సబితా రెడ్డి ఆదేశాలు మీడియాకు వివరించిన దిండు భూమేష్ గౌడ్



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 03): శనివారం నాడు మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మాజీ మంత్రి శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి పర్యటించిన నేపథ్యంలో ఆమె అధికారులకు ఇచ్చిన ఆదేశాలను భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూమేష్ గౌడ్ మీడియాకు తెలిపారు. మంత్రాల చెరువులో గుర్రపు డెక్కను తీసివేసి చెరువు మొత్తం పూర్తిగా పనులు మరో రెండు రోజుల్లో ప్రారంభించాలని ఎమ్మెల్యే ఆదేశించారని ఆయన తెలిపారు. అదేవిధంగా చెరువు చుట్టూ చాలా చోట్ల ఫెన్సింగ్ ధ్వంసం అయ్యిందని దానిని వారం రోజుల్లోగా రిపేర్ చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. వాకింగ్ ట్రాక్ చుట్టూ ట్రంకు లైన్ యొక్క మ్యాన్ హోల్స్ చాలా చోట్ల ధ్వంసం కావడం జరిగిందని, ఆ మేన్ హోల్స్ రిపేరు చేయాలని ఆదేశించారని అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో పలు వివిధ శాఖల విభాగ అధికారులతో సమీక్ష సమావేశంలో తెల్పిన సమస్యలన్నీ సకాలంలో పూర్తిచేసే ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు అధికారులందరూ సంపూర్ణంగా పార్టీలకతీతంగా సమస్యలు లేకుండా అభివృద్ధి చేయాలని సమావేశంలో ఎమ్మెల్యే కోరినట్లు తెలిపారు. అదేవిధంగా వర్షాకాలం చుట్టుపక్కల కాలనీలకు ఇబ్బంది కలగకుండా వర్షపు నీరు పోయే పైపుల దగ్గర ఉన్నటువంటి చెత్తను వెంటనే తీసివేయాలని తెలిపారు. మహిళలు సాయంత్రం వేళ వాకింగ్ చేసే సమయంలో విద్యుత్ దీపాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మంత్రాల చెరువు వాకింగ్ ట్రాక్ చుట్టూ లైట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారని అన్నారు. మంత్రాల చెరువు వాకింగ్ ట్రాకింగ్ చుట్టుపక్కల నాలుగు ప్రదేశాలలో సీ సీ బెడ్డుతో ప్లాట్ఫార్మ్స్ ఏర్పాటు చేసి చుట్టుపక్కల కాలనీ వారు సేదతీరే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశించినట్లు దిండు భూమేష్ గౌడ్ తెలిపారు.

## దేశంలో జనగణన, కులగణన నిర్ణయంపై ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం

మాడ్గుల, మేజర్న్యూస్ (మే 03): కేంద్ర ప్రభుత్వం దేశంలో జనగణన, కులగణన చేపట్టాలన్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం మాడ్గుల మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు నల్లగాసుల పెద్దయ్యయాదవ్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోది చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతాపార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్, జిల్లా కార్యదర్శి దండు శ్రీనివాస్గౌడ్, సీనియర్ నాయకులు మట్ట వెంకటేష్గౌడ్లతో పాటు మండల పార్టీ ఉపాధ్యక్షులు కడారి జంగయ్యయాదవ్, బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా స్థానిక గ్రామపంచాయతి కార్యాలయం ఎదుట ప్రధాని నరేంద్రమోది చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్ మాట్లాడుతూ 2011 తర్వాత కేంద్రంలో అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వం కూడ జనగణనకు ముందుకు రాలేదని, ప్రధాని నరేంద్రమోది నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం జనగణన, కులగణన చేపట్టేందుకు తీసుకున్న నిర్ణయంతో అన్నివర్గాల్లో ఆనందం వ్యక్తమవుతున్నట్లు తెలిపారు. కులగణన, జనగణన పూర్తయితే జనాభా ప్రాతిపధికన రిజర్వేషన్లు



దక్కి అన్నివర్గాలకు విద్య, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాల్లో సముచిత స్థానం దక్కుతుందని కాసుల వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనగణనతో పాటు కులగణనను స్వాగతిస్తాం -కాంగ్రెస్ చేవెళ్ల మున్సిపాలిటీ అధ్యక్షులు బి.శ్రీనివాస్గౌడ్



చేవెళ్ల, మేజర్న్యూస్ (మే 3) ః జనగణనతో పాటు కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మున్సిపాలిటీ అధ్యక్షులు బి.శ్రీనివాస్గౌడ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... దేశవ్యాప్తంగా జరిగే జనగణనతో పాటు కులగణన చేపడుతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం కాంగ్రెస్ పార్టీ విజయమన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలనే సదుద్దేశ్యంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ సూచనల మేరకు తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి తెలంగాణలో కులగణన చేపట్టడంతో పాటు అసెంబ్లీలో తీర్మాణం చేసి దేశానికి దిశానిర్ధేశం చేశారన్నారు. సీఎం రేవంత్రెడ్డి పాలనలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలిచిందని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఒత్తిడితో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన కోసం నిర్నయం తీసుకుందన్నారు. జనగణనతో పాటు కులగణన చేస్తామని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. తెలంగాణలో కులగణన చేపట్టిన విధానంలోనే దేశవ్యాప్తంగా చేపట్టాలన్నారు. కులగణన నిర్ణయం విషయంలో రాహుల్గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్గౌడ్లను కృతజ్ఞతలు తెలియజేశారు.

## దోమల నివారణకు చొరవ చూపాలి

### – బీజేపీ నాయకులు అభిలాష్ రెడ్డి



గండిపేట్, మేజర్న్యూస్ (మే 03): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని కపిలానగర్లో దోమల నివారణ చర్యలను పకడ్బందీగా నిర్వహించాలని బీజేపీ నాయకులు అభిలాష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్పోరేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు దోమల భారీన పడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. పన్నుల వసూళ్లల్లో చూపిస్తున్న శ్రద్ధ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో నిర్లక్ష్యంగా ఉన్నారని మండిపడ్డారు. కార్పోరేషన్ పరిధిలోని మూడు పరివాహక ప్రాంతాల్లో ఉంటున్న వారి పరిస్థితి ఘోరంగా ఉందని తెలిపారు. సాయంత్రం 6 గంటలు అయితే చాలు దోమలు విజృంభిస్తున్నాయని, వాటిని నివారించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. తూ..తూ.. మంత్రంగా ఫాగింగ్ చేసి చేతులు దులుపుకుంటున్నారని అసహనం వ్యక్తం చేశారు. తీవ్ర స్థాయిలో దోమలు ఉంటే వాటి నివారణకు ఎందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం లేదని అధికారులను ప్రశ్నించారు. మూసీని శుభ్రం చేయడంతో కొంత ఉపశమనం కలుగుతుందని, దోమలు తగ్గే అవకాశం ఉందని అధికారులకు సూచించారు. డ్రోన్ల ద్వారా ఫాగింగ్ చేస్తే బాగుంటుందని చెప్పారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి : సిఐ వెంకటేశ్వర్లు

★ కోళ్ల పడకల్లో కెపిఎల్ ప్రారంభించిన సిఐ, గ్రామస్తులు



మహేశ్వరం,మేజర్న్యూస్(మే 3): క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ,ఉత్సహాని ఇస్తాయని మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం మండల ంలోని కోళ్లపడకల్ గ్రామంలో కెపిఎల్ సిజన్ 9ను గ్రామస్తులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలోని యువత జీవితంలో అట ఒక భాగం, ఇవి ఆటలు, వినోదాలు , శారీరక వ్యాయామం ద్వారా వారిని ఆనందపరుస్తాయి. క్రీడలు మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడడానికి , గ్రామ ప్రజల మధ్య ఐక్యతను పెంచడానికి దోహదం చేస్తాయి అని అన్నారు. కేపీఎల్ ప్రీమియర్ లీగ్ ఆల్ టీం స్పాన్సర్ లక్ష యాభై వేల రూపాయలు మేనేజ్ మెంట్ కు అందచేశారు. కె.రాజేష్ గౌడ్ను శాలువాతో సన్మానించి, ఆల్ టీమ్ లకు అభినందనలు తెలిపిన మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఎస్ ఐ. ప్రసాద్, హన్మగళ్ల చంద్రయ్య, నందిగామ నర్సింహ్మా, నందిగామ యాదయ్య, ఐ.నర్సింహా గౌడ్, ఆవుల కుమార్, ఆవుల మల్లేష్, సి హెచ్. ప్రవీణ్,కె శేఖర్,ఎస్. భాస్కర్ గౌడ్,అనంత రెడ్డి, రఘుపతి,బండ బిక్షపతి, క్రీడాకారులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

★మైసిగండిలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కడ్తాల్, మేజర్న్యూస్ (మే 03): రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కేంద్రంలోని నరేంద్రమోది ప్రభుత్వం రాజ్యాంగ విలువలను కాలరాసే కుటిల యత్నాలను ప్రజలంతా తిప్పికొట్టాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. కడ్తాల్ మండలం మైసిగండిలో శనివారం నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మైసిగండి, మైసిగండి తాండలలో గడప గడపకు తిరిగి రాజ్యాంగ విశిష్టత, విలువల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జవహర్లాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు పాడిగేదె మృతి



కందుకూరు, మేజర్న్యూస్( మే 03): కందుకూరు మండలం బేగంపేట్ గ్రామానికి చెందిన మదారం రాజు పాడిగేదె శనివారం సాయంత్రం పిడుగుపాటుకు మృతి చెందింది. దీంతో రైతు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. సుమారు 1 లక్ష రూపాయలకు పైగా వరకు నష్టం జరిగిందని రైతు వాపోయాడు, పాడి సంపదగా ఉపాధి ఉండేదని పిడుగు పాటుతో గేదెను కోల్పోవడంతో విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

## మాడ్గుల నూతన ఎస్.ఐని సత్కరించిన ఎల్హెచ్పిఎస్ నేత



మాడ్గుల, మేజర్న్యూస్ (మే 03): మాడ్గుల నూతన సబ్ ఇన్స్పెక్టర్గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన రాఘవేందర్ను శనివారం ఆర్కపల్లి మాజీ ఉపసర్పంచ్ యాచారం బిక్కుగౌడ్తో కలిసి లంబాడ హక్కుల పోరాటసమితి జాతీయ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్నేత నేనావత్ బాలు నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ మేరకు శాలువాలతో సత్కరించి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల అధుపులో అలసత్వానికి తావులేకుండ పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరారు.

## మృతుడి కుటుంబానికి బిజెపి మండలాధ్యక్షుడి తోడ్పాటు



మాడ్గుల, మేజర్న్యూస్ (మే 03): మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామపంచాయతి పరిధిలోని చౌటకుంటతాండకు చెందిన కాంగ్రెస్ నాయకులు నేనావత్ రత్యానాయక్ అనారోగ్యంతో బాదపడుతూ ఇటీవలే మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న బిజెపి మండల అధ్యక్షులు నల్లగాసుల పెద్దయ్యయాదవ్ శనివారం మృతుడి కుటుంబీకులను పరామర్శించి తనవంతుగా 50 కిలోల బియ్యం అందజేశారు. ఆయన వెంట స్థానికులు భాస్కర్నాయక్, రాజునాయక్, లాలునాయక్, మృతుడి కుటుంబీకులు సురేష్నాయక్ తదితరులు ఉన్నారు.

# యల్ఎన్ఆర్ సేవలు అభినందనీయం



- పల్లె పల్లెన ఎల్ఎన్ఆర్ లోంక నర్సిములు జన్మదిన వేడుకలు
- శంకర కంటి ఆసుపత్రి వైద్యులు ఉచిత ఆపరేషన్లు చేయడం అభినందనీయం
- పెద్దేముల్ మాజీ జడ్పీటీసీ సభ్యుడు ధారాసింగ్
- మూడు నెలలో 400లకు పైగా ఉచిత కంటి ఆపరేషన్లు
- కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు



**పెద్దేముల్, మేజర్ న్యూస్ (మే 03):** ఎల్ఎన్ఆర్ సేవలు అభినందనీయమని పెద్దేముల్ జడ్పీటీసీ సభ్యుడు ధారాసింగ్ అన్నారు.తాండూరు కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు జన్మదిన సందర్భంగా శనివారం పెద్దేముల్ మండలంలోని పల్లె పల్లెన నాయకులు, అభిమానులు, ఉపాధి హామి కూలీలు జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం పెద్దేముల్ మండల కందనెల్లి గ్రామంలో ఎల్ఎన్ఆర్ యువజన సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిభిరాన్ని ఆయన ప్రారంభం చేశారు. తాండూరు నియోజక వర్గంలో ఉచితంగా కంటి వైద్య శిభిరాలు ఏర్పాటు చేయనున్న తాండూరు కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములును ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ధారాసింగ్ మాట్లాడుతూ... ఎల్ ఎన్ ఆర్ యువజన సంఘం అధ్వర్యలో ఎల్ఎన్ఆర్ యువసేన అధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

***సుమారు మూడు నెలల్లో 400ల మందికి పైగా ఉచితంగా కంటి ఆఫరేషన్లు చేయించడం***

జరిగిందన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలో కంటి ఆఫరేషన్ చేయించుకోవాలంటే సుమారు రూ.50 నుండి 60 వేల వరకు ఖర్చు అవుతుందని హైద్రాబాద్ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో మరియు జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న కంటి వైద్య శిభిరంలో ఉచితంగా కంటి ఆఫరేషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో నియోజక వర్గంలోని అన్ని గ్రామాలల్లో శిభిరాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానన్నారు. ప్రతి పేద కుటుంబానికి ఏలాంటి ఇబ్బందులు రాకుండా చుడాలన్న ఉద్దేశంతో ఎల్ఎన్ఆర్ యువసేన పనిచేస్తుందన్నారు. అందుకు ప్రతి గ్రామంలో యువసేనలో పనిచేయడానికి యువకులు మందుకు వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉత్తమ్ చాంద్, తాండూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి మధుసుదన్ రెడ్డి, తాండూరు సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ చారి, అనీల్, మహేష్, సునీల్ తో పాటు ఎల్ఎన్ఆర్ యువసేన సభ్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

***50 మందికి న్యూట్రిషన్ కిట్లు పంపిణి....***

దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న పెద్దేముల్ మండలంలో 50 మంది నిరుపేదలకు ఉచితంగా న్యూట్రిషన్ కిట్లు పంపిణి చేశారు. అదేవిధంగా అంతారం గ్రామంలో దేవాలయంలో అభివృద్ధికి రూ.51 వేల నగదును అందజేయడం జరిగిందని ఎల్ఎన్ఆర్ యువజన సంఘం సభ్యులు తెలిపారు. తాండూర్ ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సింలు జన్మదినం సందర్భంగా 50 మంది యువకులు రక్తదానం వేయడం జరిగిందని ఎల్ఎన్ఆర్ యువసేన సభ్యులు తెలిపారు.





# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయి

## బొంపల్లి గ్రామ నిర్వాహకులు

**దోమ, మేజర్ న్యూస్ (మే03):** క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడడమే కాకుండా మనిషికి, మనిషికి మధ్య ప్రేమానురాగాలను పెంచుతాయని బొంపల్లి గ్రామ నిర్వాహకులు అన్నారు. శనివారం దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో బిపిఎల్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బిపిఎల్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ లో మొత్తం ఆరు టీంలు పాల్గొనగా ప్రతి రోజు రెండు టీంలు అడుతాయని, ఫైనల్ లో రెండు టీంలు విజేతలుగా నిలుస్తాయని తెలిపారు. మొదటి విజేతకు రూ.10 వేల బహుమతి అందించగా, రెండవ టీంకు రూ.5 వేల నగదు బహుమతి ని అందిస్తామని చెప్పారు. ప్రతి టీంకు నియమ నిబంధనలు వర్తిస్తాయని పేర్కొన్నారు.ప్రతి టీంలో క్రీడాకారులు క్రీడా స్పూర్తిని ప్రదర్శించి, క్రీడల్లో తమ ప్రతిభను కనబరచాలన్నారు. వారికి సైతం బహుమతులు ఉంటాయని చెప్పారు. స్నేహపూర్వకంగా క్రీడలను ఆడుకోవాలి కానీ, గెలిచిన వారు ఓడిన వారిని హేళన చేయకుడదన్నారు. స్నేహపూర్వకంగా క్రీడా స్పూర్తితో మెలిగి క్రీడాకారులు నిర్వాహకులకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బొంపల్లిలో నిర్వహించిన క్రీడల్లో విజయం సాధించిన బిపిఎల్ రైజర్స్ టీమ్ సభ్యులు గ్రామ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ వ్యక్తి మృతి....

- మృతునికి ముగ్గురు కుమారులు
- మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు
- ఎస్ఐ విఠల్ రెడ్డి వెల్లడి

**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (మే 03):** ప్రమాదవశత్తు చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం



కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.... మండల పరిధిలోని మైసమ్మ తాండ గ్రామానికి చెందిన శాంతి కుమార్ (30) గ్రామ సమీపంలో ఉన్న చెరువులో చేపలు పట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి ముగ్గురు కుమారులు ఉన్నారు. మృతుని భార్య లక్ష్మీబాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# అర్హత కలిగి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

▶▶ అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం ▶▶ ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి అండగా నిలవాలి

▶▶ రోడ్ల నిర్మాణానికి 600 కోట్లు మంజూరు ▶▶ 21 వేల కోట్ల రుణమాఫీ చేశాం ▶▶ అన్ని వర్గాల సంక్షేమ ప్రభుత్వ లక్ష్యం

▶▶ అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులు ఆదుకుంటాం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (మే 03): అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నాయణరెడ్డి అన్నారు శనివారం ఆమనగల్ పట్టణంలోని రైతు వేదికలో తహసీల్దార్‌సిహెచ్ లలిత అధ్యక్షతన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 49 మంది లబ్ధిదారులకు లక్ష 116 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం చేసే మహిళల కోసం ప్రతినెల 330 కోట్లు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించడం జరుగుతున్నదన్నారు. కల్వకుర్తి ఆర్టీసీ డిపోకు మరో 18 కొత్త బస్సులను అదనంగా ఏర్పాటు చేసినట్లు ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరికి గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు చార్జీలను అందివ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఏప్రిల్ 14న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రతి పేదవాడికి రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేసి ప్రతి పేదవాడి ఇంటిలో ఆకలి తీర్చాలని మంచి ఉద్దేశంతో ఈ బృహత్తర పథకానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఆ తర్వాత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వం యొక్క లక్ష్యం అని ఆయన వివరించారు రాష్ట్రంలోని మహిళల పేరు మీదనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి రూపాయలు 600 కోట్ల నిధులను మంజూరయ్యాయని ఆయన వివరించారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఈ ప్రభుత్వం ఆదుకుంటున్నది రైతులు వద్దని ఆయన వివరించారు ప్రతి పంటను అధికారులతో సర్వే చేయించి వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు రానున్న జూన్ నెలలో ప్రతి రైతుకు రైతు భరోసా అందజేయనున్నట్లు ఆయన చెప్పారు. భూమిలేని నిరుపేదలకు రాజీవ్ యువ వికాసం ద్వారా 5 లక్షల లోపు రుణాలు అందజేస్తామని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారుడికి అందించేందుకు కృషి చేయాలని వివరించారు నియోజకవర్గంలో విద్యుత్ సమస్య లో వాల్టేజీ సమస్యలను అధిగమించేందుకు 450 ట్రాన్స్‌ఫార్మర్లను కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. వేసే బోరు మోటర్లు పెరిగినందున తరచూ ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయని రైతుల ఫిర్యాదు మేరకు ట్రాన్స్ఫార్మర్లను మంజూరు చేసేందుకు సిఫార్సు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, యాట నరసింహ, శ్రీనివాస్ రెడ్డి, గూడూరు భాస్కర్ రెడ్డి, గుర్రం కేశవులు, వస్పుల మానయ్య, జగన్, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, విజయ్ రాథోడ్, అప్పం శ్రీను, కాలె మల్లయ్య, ఖాదర్, మెకానిక్ బాబా, ఫరీద్, పులికంటి మైసయ్య, మహేష్, ఖాదర్, ఎగిరిశెట్టి సత్యం, శివలింగం, ఖాద్రి అనిత విజయ్ శ్రీనివాస్ నాయక్, ఎంపీడీవో కుసుమ మాధురి, మున్సిపల్ కమిషనర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారమే లక్ష్యంగా బూతు స్థాయిలో కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయండి

### రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాల చారి



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మే:4 ): చౌదరి గూడెం లో నీ బిజెపి కార్యాలయంలో శనివారం నాడు ఏర్పాటు చేసిన సమావేశంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎది ర గడ్డ మిది రాజు ఆధ్వర్యములో జరగింది. రాజు మాట్లాడుతూ దేశంలో బడుగు వర్గాలకు చెందిన వారికోసం ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ను లబ్ధిదారులకు మండలం లో నీ అన్ని గ్రామాల ప్రజలకు అవగాహన చేయాలన్నారు. అనంతరం రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడు మచ్చ సుధాకర్ రావు మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలకు మోడీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల ను లబ్ధిదారుల దగ్గరకు వెళ్లి అందరికీ మోటి వేశన్ చేయాలని ఆయన సూచించారు. ఎది ఏమైనా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా చేసుకుని పని చేయాలని మచ్చ సుధాకర్ రావు తెలిపారు. రా బొయే సర్పంచ్, ఎం పి టి సి ఎన్నికలలో ఘనవిజయం సాధిం చే వర్ ఆ కు ప్రతి నాయకుడు కష్టపడలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మనోహర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కోనేరు శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సబ్బులు బోయ కుర్మయ్య. మండల పరిధిలోని అన్ని గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (మే 03): ఆమనగల్లు పట్టణానికి చెందిన కావటి శ్రీకాంత్ యాదవ్ (24) రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ఆమనగల్ ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణానికి చెందిన కావటి శ్రీకాంత్ యాదవ్ అమెజాన్ కంపెనీలో విధులు నిర్వహిస్తుంటాడు ప్రతిరోజు లాగానే కంపెనీకి ద్విచక్ర వాహనంపై వెళ్లే సమయంలో కోనాపూర్ గేట్ వద్ద హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుడి కుటుంబీకులు కావటి తిరుపతయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్.ఐ వివరించారు. విషయం తెలుసుకున్న జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజ ఆచారి శ్రీకాంత్ తండ్రిని పరామర్శించి ఓదార్చారు.

# ఐకేపీ వీఏవోలు సార్వత్రిక సమ్మె నోటీస్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 03): ఐకేపీ వీఏవోలు దేశవ్యాప్త సమ్మెనోటీసు ఏపీఎం కవితకు అందించారు. శనివారం సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ ఆధ్వర్యంలో ఈ నెల 20 నుండి జరిగే దేశవ్యాప్త సార్వత్రిక నోటీసులు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపుతో భాగంగా కేంద్రంలో నరేంద్ర మోడి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేకత విధానాలను ఎండగడుతూ... సమ్మె నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సమ్మెలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వీఏవోలు శారద, రమ్య,పద్మ రేణుక, లావణ్య, సువర్ణ,రామచంద్రారెడ్డి, సీఐటీయు నాయకులు శేఖర్, బాలకృష్ణ, పాల్గొన్నారు.

# బీజేఎంసీలో పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం

### – మాజీ కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్ గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 03): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 18 వ డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని మాజీ కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్ గౌడ్ అన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని 18 వ డివిజన్ హోంనగర్ కాలనీలోని పోచమ్మ దేవాలయం ప్రధాన రహదారి నుంచి జలమండలి మేనేజర్ శ్రీనివాస్ తో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా ఎలాంటి సమస్యలు ఎదురైనా తమకు తెలియజేయాలని పరిష్కరిస్తామన్నారు. సాధ్యమైనంత త్వరగా పనులను పూర్తి చేసి రోడ్లు వేయించడం జరుగుతుందన్నారు.

# స్వయం ఉపాధితో మహిళలు ఎదగాలి

★మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ చేసిన నాయకులు




జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 03):మహిళలు స్వయం ఉపాధితో ఎదగాలని జల్ పల్లి మున్సిపాలిటీ 13వ వార్డు మాజీ కౌన్సిలర్, పహాడీ షరీఫ్ కాంగ్రెస్ నాయకులు పందెం కొండల్ యాదవ్ అన్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ, పహాడీ షరీఫ్ గ్రామంలో మహమ్మదీయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం పహాడీ షరీఫ్ గ్రామ మహిళలకు 21 కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మహిళలు స్వయం ఉపాధితో ఎదగాలని, వారికి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మదీయ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అబ్దుల్ హమీద్ ఖాన్, సయ్యద్ ఖదీర్, అజ్మల్, గౌస్ భాయ్, అమిత్ భాయ్, సిరాజ్ పాషా, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జర్పుల దీపికను సత్కరించిన సేవాలాల్‌సేనా రాష్ట్ర కార్యదర్శి





కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 03): రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల పరిధిలోని పోచమ్మ గడ్డ తండాకు చెందిన జర్పుల లక్ష్మి, పాండు నాయక్ దంపతుల కుమార్తే జర్పుల దీపిక క్వాలిఫైడ్ అవార్డు జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ పీహెచ్‌డి అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఆల్ ఇండియా స్థాయిలో 250వ ర్యాంక్ సాధించింది. ఈ మేరకు శుక్రవారం దీపికను సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి జర్పుల లక్పతి నాయక్ పూలమాలలు, శాలువాతో సత్కరించి అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన తాండకు చెందిన దీపిక ఆలిండియా స్థాయి ర్యాంకు సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు లక్ష్మణ్ నాయక్, రాజు నాయక్, గోపి, నాగేష్, ప్రశాంత్, శ్రీను, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# దంచికొడుతున్న ఎండలు

- ఉక్కపోతలతో ఉక్కిరిబిక్కిరి
- తప్పని నీటి కష్టాలు
- భయటకు వెళ్లేందుకు జంకుతున్న జనాలు
- అప్రమత్తత తప్పనిసరి అంటున్న డాక్టర్ రీతు, మేడ్చల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం




**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 3) :** భానుడి భగభగలతో జనం విలవిలలాడుతున్నారు. వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులతో నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో వేడిగాలులు, ఉక్కపోతలకు ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఎండవేడిని తట్టుకోలేక జనం భయటకు వెళ్ళేందుకు జంకుతున్నారు. మద్యాహ్నాం అయితే చాలు ఎప్పుడు రద్దీగా ఉండే ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఎండ ప్రభావం ఎక్కువగా ఉండటం వల్ల ప్రజలు ఇండ్ల నుండి భయటకు వెళ్ళాలంటే భయపడుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే భయటకు వెళ్తున్నారు. ఎండదెబ్బ తగులకుండా ఉండేందుకు రక్షణ చర్యలు పాటిస్తున్నారు. మే నెలలో ఎండల ప్రభావం మరింత పెరిగే అవకాశం ఉందని పలువురు నిపుణులు తెలుపుతున్నారు. ఎండదెబ్బ తగలకుండా ఉండేందుకు ప్రజలు జాగ్రతలు తీసుకోవాలని మేడ్చల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు రీతు సూచిస్తున్నారు.

***దంచికొడుతున్న ఎండలు :***

వేసవి వచ్చిందంటే చాలు మేడ్చల్ మండలంలోని ప్రజలు అధిక ఉష్ణోగ్రతలతో అతలాకుతలమవుతారు. గతంతో పోలిస్తే ఈ సారి ఆరంభంలోనే ఎండలు దంచికొడుతున్నాయి. వాతావరణంలో ఒక్కసారిగా వచ్చిన మార్పులతో జనం విలవిలలాడిపోతున్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మద్యాహ్నా సమయంలో భయటకు వెళ్లాలంటే ఎండ దాటికి తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. మద్యాహ్నా సమయంలో భయటకు వెళ్లాలంటే ఎండ దాటికి తట్టుకోలేక జంకాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయి. దీంతో ఆ సమయంలో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎండ తీవ్రత నుండి ఉపశమనం పొందేందుకు చల్లదనాన్ని ఇచ్చే శీతల పానీయాలు, పండ్ల రసాలను తీసుకొని ఉపశమనం పొందుతున్నారు. ఎండదెబ్బ తగులకుండా తలకు రక్షణగా టోపీలను, రుమాళ్లను చుట్టుకొని, గొడుగులను పట్టుకొని తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కొబ్బరి బోండాలను, నిమ్మసోడా, చెరుకు, పండ్ల రసాలను ఎక్కువగా తాగుతూ ఎండ నుంచి ఉపశమనం పొందుతున్నారు.

***ఊపందుకున్న సీజనల్ వ్యాపారాలు :***

సీజనల్ వ్యాపారాలు ఊపందుకున్నాయి. జ్యూస్ స్టాల్స్, వివిధ రకాల పండ్ల రసాలు, శీతల పానీయాలు, టోపీలు, గొడుగులు వంటి వ్యాపారాలకి గిరాకీ పెరిగింది. తాగునీటి కోసం ఉపయోగించే మట్టి కుండలు అమ్మకాలు జోరందుకున్నాయి. వేసవి తాపాన్ని తగ్గించేటువంటి కూలర్లు, ఏసీల కొనుగోళ్ల పెరుగుతున్నాయి.

***అప్రమత్తత తప్పనిసరి : డాక్టర్ రీతు, మేడ్చల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు***



1. ఎండవేడిమి, వేడిగాలులల వల్ల ఎండదెబ్బ తగిలి అస్వస్థతకు గురయ్యే ప్రమాదం ఉంది. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలి.
2. ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల వరకు భయటకు వెళ్లకపోవడం మంచిది.
3. తప్పని సరిగా వెళ్లాల్సి వస్తే తలకు రక్షణగా టోపీలను, రుమాళ్ళను ధరించాలి.
4. నిమ్మరసం, కొబ్బరి నీళ్లు, వాటర్ మిలన్, ఆరెంజ్, గ్రేప్స్ ఎక్కువగా తీసుకోవాలి. అవి శరీరంలో ఉన్న మినరల్స్ ను తగ్గకుండా చేస్తుంది.
5. ఫ్రీడ్జ్ వాటర్, థంప్సప్, కోక్ లాంటి శీతల పానీయాలు చల్లగా ఉన్నాయని తాగరాదు.
6. ముందుజాగ్రత్త చర్యలుగా ఓఆర్ఎస్ తాగాలి.
7. ఎండదెబ్బ తగిలితే తల తిరగడం అలసట, విరోచనాలు వంటి లక్షణాలు కనిపిస్తాయి.
8. అలాంటి సమయంలో లక్షణాలను గమనించి ఎండదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నీడలో కూర్చోబెట్టి శరీరమంతా తడిగుడ్డతో తుడవాలి. ఆ తరువాత దగ్గరలోని ఆసుపత్రిలో వైద్యుడిని సంప్రదించి చికిత్స చేయించాలి.
9. నల్లటి బట్టలను ధరించకుండా వదులుగా ఉండే బట్టలను ధరించాలి.
10. వేడిగాలులతో రాత్రి వేళలో ఎండదెబ్బ తగిలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.
11. ఎండదెబ్బ తగలడంతో కొందరు నిద్రలోనే చనిపోయిన సంఘటనలు ఉన్నాయి. కాబట్టి వేసవిలో ఎండవేడిమి తగలకుండా తగు రక్షణ చర్యలు పాటించాలి.



# మండే ఎండకు పండ్లే రక్ష

- పండ్లు పండ్ల రసాలతో శరీరానికి పోషకాలు
- తాజా ఫ్రూట్స్ తో వేసవిలో ఆరోగ్యం



మండే కాలమ్ .. పండే బలం..!! మరి ఈ పండ్లలో ఉన్న పోషకాలు ఏంటో తెలుసా..? వేసవి నుంచి ఈ పండ్ల ద్వారా ఎలా రక్షణ పొందవచ్చో తెలుసా..? ఫిట్నెస్ కోసం యోగా, వాకింగ్, జాగింగ్, జిమ్ చేయడం, ఫిట్నెస్ సెంటర్లకు పరుగులు తీయడం మాత్రమే కాదు.. ఆయా కాలాల్లో విరివిగా లభించే పండ్లను, పండ్ల రసాలనూ తీసుకోవడంతో ఆరోగ్యాన్ని ఫిట్గా ఉంచుకోవచ్చు. అంతేకాదు ఈ ఎండాకాలంలో 'పండంటి' ఆరోగ్యాన్ని మీ సొంతం చేసుకోవాలంటే 'మండే ఎండకు పండే రక్ష' అని మీరు తెలుసుకోక తప్పదు. అందుకే ఈ వేసవిలో లభించే పండ్లను, వాటిలో ఉండే పోషకాలను మీ కోసం అందిస్తున్నాం

**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 3) :**

మండే కాలంలో.. పండే బలం..!! మరి ఈ పండ్లలో ఉన్న పోషకాలు ఏంటో తెలుసా..? వేసవి నుంచి ఈ పండ్ల ద్వారా ఎలా రక్షణ పొందవచ్చో తెలుసా..?ఫిట్నెస్ కోసం యోగా, వాకింగ్, జాగింగ్, జిమ్ చేయడం, ఫిట్నెస్ సెంటర్లకు పరుగులు తీయడం మాత్రమే కాదు.. ఆయా కాలాల్లో విరివిగా లభించే పండ్లను, పండ్ల రసాలనూ తీసుకోవడంతో ఆరోగ్యాన్ని ఫిట్గా ఉంచుకోవచ్చు. అంతేకాదు ఈ ఎండాకాలంలో పండంటి ఆరోగ్యాన్ని మీ సొంతం చేసుకోవాలంటే మండే ఎండకు పండే రక్ష అని మీరు తెలుసుకోక తప్పదు. అందుకే ఈ వేసవిలో లభించే పండ్లను, వాటిలో ఉండే పోషకాలను మీ కోసం అందిస్తున్నాం..

**పుచ్చకాయతో ఎంతో చలువ...:**

వేసవిలో లభ్యమయ్యే పుచ్చకాయ శరీరాన్ని చల్లబరచడంలో బాగా ఉపకరిస్తుంది. అత్యధిక శాతం నీరు కలిగి ఉండే పుచ్చ ప్రధానంగా వేసవిలో ఎంతో మేలు చేస్తుంది. ముదురు ఎరుపు లేక గులాబీ రంగు పుచ్చకాయ గుజ్జులో కెరోటి నాయిడ్స్, బీటా కెరోటిన్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని శరీరం ఏ విటమిన్ గా మార్చుకుంటుంది. ఇంకా పుచ్చకాయలో బీ6, సీ, పీచు పదార్థాలు బాగా లభిస్తాయి. నీటి శాతం ఎక్కువగా ఉండటంతో శరీర ఉష్ణోగ్రతను తొందరగా తగ్గించి చల్లబరచడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. సుక్రోజో, గ్లూకోజ్ పుచ్చకాయలో ఎక్కువగా లభిస్తాయి.

**పోషకాల సపోట...:**

సపోట మంచి పౌష్టికరమైనదని వైద్యులు చెబుతారు. కాల్షియం, ఐరన్లు ఈ పండులో సమృద్ధిగా లభిస్తాయి. బీ1, బీ6, బీ12తో పాటు విటమిన్ ఈ విటమిన్ కూడా సపోటలో లభిస్తుంది. ఈ పండులో నీటి నిల్వ ఎక్కువగా ఉండటంతో వేసవి తాపం తీర్చడంలో బాగా ఉపకరిస్తుంది.

## తెదేపా సభ్యత్వం కార్డులను అందించింది

### సికింద్రాబాద్ తెదేపా ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్





సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేసే విధానంలో భాగంగా ఇటీవల పూర్తిచేసిన తెదేపా సభ్యత్వం ప్రక్రియలో భాగంగా సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమం సికింద్రాబాద్ నియోజకవర్గంలోని బౌద్ధనగర్ డివిజన్‌లో అట్టహాసంగా నిర్వహించారు. తెదేపా సీనియర్ నాయకుడు వెంకటస్వామి ఆధ్వర్యంలో అంబానగర్‌లోని కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెదేపా సికింద్రాబాద్ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ విచ్చేసి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న వారందరికీ సభ్యత్వ కార్డులు అందజేసారు. ఈ సందర్భంగా వల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ అని, పార్టీకి కార్యకర్తలే పునాదులు అని, వారి త్యాగాలవల్లే తెలంగాణలో అధికారంలో లేకపోయినా అత్యధిక కార్యకర్తలున్న పార్టీగా మన్ననలు పొందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు గరిగే ప్రవీణ్, సీనియర్ నాయకులు శంకర్ ముదిరాజ్, శ్రీశైలం, చంద్రమోహన్, రవి, రమేష్, యాదగిరితో పాటు సభ్యత్వం తీసుకున్నవారు పెద్దెత్తున పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీలంక ఇంటర్నేషనల్ స్టడీ టూర్

### తెలంగాణా టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.నర్సింగరావు




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :హిమాయత్నగర్ : శ్రీలంకలో తెలంగాణ టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఇంటర్నేషనల్ స్టడీ టూర్ 28 ఏప్రిల్ నుండి మే 3 వరకు నిర్వహించినట్లు తెలంగాణా టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కే.నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ జ్ఞానం పెంపొందించుకునేందుకు ఇలాంటి టూర్ లు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. ఈ టూర్ లో ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు టూర్ ముగించుకొని కొలంబో విమానాశ్రయం నుంచి శనివారం హైదరాబాద్ చేరుకున్నట్లు తెలిపారు. ఈ టూర్ లో కోశాధికారి కె.హుస్సేన్ వల్లి, ఉపాధ్యక్షులు కెవి.రమణ మూర్తి, బి.దుర్గా ప్రసాద్ రావు, జాయింట్ సెక్రటరీ జి.నాగరాజు, సీనియర్ సభ్యులు ఎస్.రామారావు, ఎ.రమేష్ బాబు, షేక్ అజాజ్, టి.వి.సుబ్బారావు, వై.సమ్మయ్య తదితరులు కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన కౌలె జగన్నాథం

### విశ్వకర్మల సమస్యలను వివరించి, పరిష్కరించాలని వినతి



వనస్థలిపురం, మేజర్ న్యూస్ఃబిసి సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో అఖిల భారత విశ్వకర్మ మహా సభ తెలంగాణ రాష్ట్ర అధ్య క్షులు కౌలె జగన్నాదం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి రాష్ట్ర కోశాధికారి ఆవంచ మురళిధర్‌చారి కమిటి సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి విశ్వకర్మ సమస్యలను వివరించారు. వృత్తిలేక, ఉపాధిని కోల్పోయి సమాజంలో ఎంతో ఇబ్బంది పడుతున్న విశ్వకర్మలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. 50 సంవత్సరాలు దాటిన విశ్వకర్మలకు 5 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, విశ్వకర్మ ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి విశ్వకర్మలకు పాలక మండలి సభ్యులుగా నియమించాలని, నిరుపేద విశ్వకర్మలకు ఇండ్లను వెంటనే ఇప్పించాలి, స్వర్ణకారులైన,కట్టె కోత మిషన్లపైన దాడులను వెంటనే అరికట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విశ్వకర్మల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కౌలె జగన్నాదం తెలిపారు.

# అకాల వర్షానికి విక్రయానికి తెచ్చిన వరిధాన్యం నీటి పాలు







ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (మే 03): ఆమనగల్లు పట్టణంలో శనివారం సాయంత్రం ఈదురుగాలులు, ఉరుములు మెరుపులు, వడగండ్లతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ వర్షానికి ధాన్యం విక్రయానికి స్థానిక మార్కెట్ యార్డుకు తీసుకొచ్చిన రైతుల ధాన్యం తడిసి వర్షపు నీటిలో కొట్టుకుపోయి తీవ్ర నష్టం వాటిల్లింది. తలకొండపల్లి ఆమనగల్లు మాడుగుల మండలాలకు చెందిన రైతులు తమ వరి ధాన్యాన్ని తీసుకువచ్చి ఆమనగల్లు మార్కెట్ యార్డ్ ఆవరణలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన ధాన్యాన్ని తేమ నేపథ్యంలో మార్కెట్ యార్డ్ ఆవరణలో ఎండకు ఆరబోశారు. అకాల వర్షం కారణంగా అరుగాలం కష్టించి పనిచేసి తీరా చేతికొచ్చిన పంట తమ కళ్ళముందే వర్షంలో తడిసి కొట్టుకుపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తడిసిన తమ ధాన్యాన్ని ఎవ్వరూ కొనుగోలు చేస్తారని వివిధ గ్రామాలకు చెందిన రైతులు కంటనీరు పెట్టుకున్నారు.అకాల వర్షంతో విక్రయానికి తెచ్చిన ధాన్యాన్ని నష్టపోయిన పేద కుటుంబాలకు చెందిన తమను ప్రభుత్వం ఆదుకొని ధాన్యాన్ని కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని వారు కోరారు.

కొనుగోలు కేంద్రంలో అవస్థలపై రైతుల ఆందోళన ధర్నా

ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌యార్డ్ ఆవరణలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు ధాన్యం కొనుగోలు విషయంలో తీవ్ర అలసత్వం చూపుతున్నారని, వారి నిర్లక్ష్యం కారణంగానే తమ ధాన్యం నీటిపాలైనట్లు ఆగ్రహించిన రైతులు స్థానిక హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. వీరి ధర్నాకు బిజెపి, బి.ఆర్.ఎస్ నాయకులు మద్దతు తెలిపి సంఘీభావం ప్రకటించారు. విషయం తెలుసుకున్న ఆమనగల్లు సిఐ జానకిరామ్‌రెడ్డి రైతులకు నచ్చజెప్పి సింగల్ విండో అధికారులతో మాట్లాడించి ధర్నాను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ఆయా మండలాల రైతులు పాల్గొన్నారు.




# యం.పి ఈటలను అవమానించినందుకే శిలాఫలకం తొలగింపు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఈనెల 1వ తేదీన ఎన్జీస్‌కాలనీ గ్రంథాలయ ప్రాంగణంలో గ్రంథాలయ భవనం యొక్క శంఖుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకంలో మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్‌ను తీవ్రంగా అవమానించడం జరిగింది. ప్రోటోకాల్ కు విరుద్ధంగా ఎమ్మెల్యే తరువాత ఎంపి పేరును పెట్టడంతో పాటు చిన్న చిన్న అక్షరాలతో పేరు పెట్టడం జరిగిందని, దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గమైన మల్కాజ్‌గిరి నుంచి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిచిన ఎంపి ఈటెల రాజేందర్ ను అలా అవమానించడం సిగ్గు చేటని బిజెపి బిఎన్‌రెడ్డినగర్ అధ్యక్షుడు కొంతం నవకిషోర్‌రెడ్డి వాపోయారు. శనివారం బిఎన్‌రెడ్డినగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బిజెపి కార్యకర్తలతో కలిసి ఆయన మాట్లాడుతూ ఎంపి ఈటెల ను అవమానించిన విషయం పట్ల బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు, కార్పోరేటర్ గ్రంథాలయ శాఖ అధికారులను ప్రశ్నించగా ఒకరిపై ఒకరు నెపం నెట్టుతు తమకు సంభంధం లేదన్నట్లుగా వ్యవహరించారు. దీంతో వారు ఆ చర్యలు పూనుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. దీనికి స్పందించాల్సింది.

# ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా సీనియర్ జర్నలిస్టులకు సన్మానం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సమాజంలోని అన్ని వర్గాల అంశాలను నిష్పక్షపాతంగా సమన్వయం చేస్తూ సమాజ శ్రేయస్సు కోసం ప్రజల్ని చైతన్యవంతులను చేసేందుకు నిరంతరం కృాఎషి చేస్తున్న పత్రికలకు,పాత్రికేయులకు ప్రజలందరూ గుర్తించాలని హైకోర్టు మాజీ న్యాయమూర్తి మరియు ఏపీ ట్రిబనల్ అడ్మినిస్ట్రేటివ్ కోర్టు మాజీ చైర్మన్ జస్టిస్ వామన్ రావు అన్నారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శనివారం బర్కత్పురాలోని ఆయన కార్యాలయంలో ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 30 సంవత్సరాల పైగా పత్రికా రంగంలో విశేష సేవలు అందిస్తున్న సీనియర్ జర్నలిస్టులు జూలూరి రమేష్, గోరిగ రమేష్ లను ఈ సందర్భంగా జస్టిస్ వామన్ రావు ఘనంగా సత్కరించి ఉత్తమ జర్నలిస్ట్ అవార్డులను అందజేశారు .అనంతరం ఆయన మాట్లాడుతూ..సమాజంలో ఆర్థిక, రాజకీయ, సామాజిక అన్ని వర్గాల అంశాలను నిష్పక్షపాతంగా సమన్వయం చేస్తూ మంచి చెడులను ఎత్తి చూపి ఏ స్వార్థం లేకుండా సమాజ శ్రేయస్సు కోరుకునే జర్నలిస్టులు అందరికీ శుభాకాంక్షలు అని జస్టిస్ జస్టిస్ హోమన్ రావు తెలిపారు.తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ అధ్యక్షత ఉపన్యాసం చేస్తూ.. గత 30 సంవత్సరాలకు పైగా వివిధ పత్రికలలో సీనియర్ జర్నలిస్టుగా పలు ప్రత్యేక కథనాలు, ప్రజల కోసం రాసి ప్రజల ఆదరాభిమానాలను పొందిన శ్రీ జూలూరి రమేష్ మరియు గొరిగే రమేష్ లకు ఈ ఏడాది సన్మాని సన్మానిస్తున్నట్టు తెలిపారు.పత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు పత్రిక స్వేచ్ఛపై అవగాహన కల్పించడానికి ఈరోజు ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవాన్ని ప్రపంచమంతా జరుపుకుంటారని అన్నారు.ఈ సందర్భంగా ఆరెకటిక సంఘం సీనియర్ నాయకుడు బి సూర్య ప్రముఖ సంఘ సేవకులు జి వేణుగోపాల్ తోపాటు వివిధ రాజకీయ పార్టీ నాయకులు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు యువజన సంఘాల నాయకులు జూలూరి రమేష్ మరియు గరిగే రమేష్ లకు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.